

సూర్య
తెలుగు దినపత్రిక
ఉత్తరాంధ్ర
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం

మంగళవారం
27 -2-2024
పేజీలు 18


## ఫ్లోటింగ్ బ్రిడ్జి ఫటా ఫట్..!

**తప్పిన భారీ ప్రమాదం**
**అలల తాకిడికి తామే**
**విడదీశామంటున్న జిల్లా యంత్రాంగం**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్ :** విశాఖలోని సుందరమైన ఆర్కే బీచ్‌లో పర్యాటకులకు పెను ప్రమాదం తప్పింది. ఎవరూ లేని వేళ తీవ్ర అలలకు ఫ్లోటింట్ బ్రిడ్జి తెగిపోయింది. ఈ బ్రిడ్జిని అట్టహాసంగా ప్రారంభించిన రెండో రోజే తెగిపోవడం సోమవారం విశాఖలో కలకలం సృష్టించింది. అంతే కాకుండా సముద్రం లోకి 100 మీటర్లు దూరం ఫ్లోటింగ్ బ్రిడ్జి కొట్టుకుపోయినట్టు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. అదృష్టవశాత్తు ప్రమాద మిగతా 2లో

# కలియుగ భస్మాసురుడు జగన్..

- వైకాపా హయాంలో సహజ వనరుల దోపిడి
- జగన్ ఉత్తరాంధ్ర ద్రోహి
- బీసీల అభ్యున్నతికి ప్రత్యేక చట్టం తెస్తాం

2 లో



## నేడు కేంద్ర మంత్రి రాజనాథ్ సింగ్ రాక

**5 పార్లమెంట్‌ల ముఖ్య నేతల సదస్సు**

2 లో



## ఉన్మాద ప్రేలాపన కట్టి పెట్టు బాబూ!

**వైఎస్సార్‌సీపీజిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్**



**నరసన్నపేట, ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:** రాష్ట్రప్రజలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతానికీ తీరని ద్రోహం చేసిన టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు నంగనాచిలా ఇప్పుడు ఎన్నో నీతి కబుర్లుచెబుతున్నారని, అవినీతి సామ్రాట్టయిన అతని కబుర్లకు మోసపోయే జనం శ్రీకాకుళం జిల్లాలో ఎవరూ లేరని వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన మిగతా 2లో

## వైసీపీలోకి పీలాగోవింద్?

**అనకాపల్లి ఎంపీ సీటు ఆఫర్టీడీపీకి బిగ్ షాక్**
**27న అనుచరవర్గం సమావేశం**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ సత్యనా రాయణ వైసీపీలో చేరనున్నట్టు సమా చారం. అనకాపల్లి టీడీపీ టిక్కెట్ దొరకకపోవడంతో మిగతా 2లో

# లోకం ఒంటరేనా..?

**-పొత్తు ధర్మానికి నెల్లిమర్ల లో చెక్**
**-ఎంత ఖర్చైన బంగార్రాజు ను గెలిపించుకుంటాం**
**-బహిరంగంగా నే మద్దతు ఉండదని క్యాడర్ ప్రకటన**



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి26, మేజర్ న్యూస్:** తెలుగుదేశం జనసేన పార్టీలు రాష్ట్ర స్థాయి లో పొత్తు లు కొనసాగిస్తు న్నాయి. ఇం దులో భాగంగానే ఇటీవల ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. ఏ ఏ నియోజక వర్గంలో అభ్యర్థులు పోటీ చేయాలనేది ఆ పార్టీలు నిర్ణయించుకున్నారు.జిల్లాలోని నెల్లిమర్ల లో జనసేన పార్టీ తరపున లోకం మాధవికి ఎమ్మెల్యే టిక్కెట్ ను ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి తొలినుంచి నెల్లిమర్ల లో టిక్కెట్ వస్తుందని ఆశించారు .నెల్లిమర్ల నియోజకవర్గంలోముగ్గురు ఆశావహులు ఉన్నారు. ముగ్గురిలో ఒక్కరికి ఇచ్చిన పర్వాలేదని అనుకున్నారు. కానీ సిన్ రివర్స్ అయ్యింది. తెలుగుదేశం, జనసేన పొత్తు లో బాగంగా జనసేన నియోజకవర్గ ఇంచార్జి లోకం మాధవికి టిక్కెట్ మిగతా 2లో

## ఈ ఎన్నికలు దోపిడీ దొంగలకు సామాన్యులకు మధ్య జరిగే యుద్ధం

**భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే**
**జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే మళ్లీ రావాలి**
**భరత్ను గెలిపించే**
**బాధ్యత అందరూ తీసుకోవాలి**
**జగన్మోహన్ రెడ్డికి అత్యంత అభిమానం**
**పాత్రుడు అమర్‌నాథ్**
**అనకాపల్లి సిద్ధం సభలో వైసీపీ ఉత్తరాంధ్ర**
**రీజనల్ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి**



**అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలు దోపిడీ దొంగలకు సామాన్యులకు మధ్య జరగనున్నాయని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక రావు గోపాలరావు కళాక్షేత్రంలో అనకాపల్లి సిద్ధం మిగతా 3లో

# కలియుగ భస్మాసురుడు జగన్..

**- నష్టపోయిన అన్ని వర్గాలకు అండగా నిలుస్తాం**

**- రా కదలిరా సభలో తేదాపా అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు**

శ్రీకాకుళం ఫిబ్రవరి 26 (మేజర్ న్యూస్ ): ప్రజల అండదండలతో రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పడుతుందని, ప్రజలందరికీ సుపరిపాలన అందిస్తామని తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు అన్నారు. శ్రీకాకుళం నిర్వహించిన రా కదలిరా సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కంచుకోట శ్రీకాకుళం జిల్లా అని అన్నారు. అభిమానించే జిల్లాల్లో శ్రీకాకుళం ఒకటని, రాష్ట్రానికి సమర్థులైన నాయకులను అందించిన జిల్లా అని, ఈ జిల్లా పేరు చెబితే ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ నా ప్రియమిత్రుడు ఎర్రనాయుడు గుర్తుకు వస్తారని అన్నారు. అరాచక ప్రభుత్వానికి ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారా అంటూ ప్రజలను ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో నాతోపాటు ప్రజలంతా బాధితులేనని అన్నారు చిన్న పెద్ద విద్యాసం లేకుండా అందరిపై కేసులు పెడతారన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి ప్రజలందరూ కలిసికట్టుగా కదలి రావాలని పిలుపునిచ్చారు. విధ్వంసకర పాలనను ప్రజలు అంతమొందించాలని, సంక్షేమం పేరిట పది రూపాయలు ఇచ్చి 100 రూపాయలు దోచుకుంటున్న ప్రభుత్వం జగన్ ప్రభుత్వం అని ఉద్యోగాలు లేవు, యువతకు ఉపాధి లేదు, రాష్ట్రంలో అభివృద్ధి లేదు, ఉద్యోగులకు సకాలంలో జీతాలు లేవు, మహిళలకు రక్షణ లేదు, ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకురాష్ట్రంలో దాడులు తప్ప రక్షణ లేదనిచంద్రబాబు అన్నారు. ఆర్టీసీ చార్జీలు విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచారని పేదలకు రెండు లక్షల రూపాయలతో ఇల్లు కట్టలేని వ్యక్తి 500 కోట్లతో జగన్ ప్యాలెస్ కట్టుకున్నాడని, తనకి పేపరు చానలు లేదని మోసపు మాట్లాడుతూ 1000 కోట్లతో సొంత పత్రికకు ప్రకటనలు ఇచ్చిన ఘనత జగన్ కే చెందిందని, చెత్త సలహాలు ఇచ్చే సలహాదారుల కోసం 680 కోట్లు ఖర్చు పెడుతున్నారని, జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేసిన ఘనత, మెరుగైన పిఆర్సి ఇస్తామని రివర్స్ పిఆర్సి తో ఉద్యోగాలను మోసం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం భవిష్యత్తు కోసం జనసేనతో టిడిపి పొత్తు పెట్టుకుందని వైకాపా విముక్తా ఆంధ్ర ప్రదేశ్ ఇరు పార్టీల లక్ష్యమని ప్రకటించారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ఇరు పార్టీ నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రి ధర్మాన ప్రెస్టేషన్లో ఏం మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని, భూములను కొట్టేసేందుకు కడప రెడ్లు వస్తున్నారని ప్రకటన వారి పాలన అవగతం అవుతుందని, అలాంటివారిని ఎందుకు పోలీసులకు పట్టించడం లేదని ధ్వజమెత్తారు. జగన్ గ్యాంగ్ సహజ వనరుల దోచుకునే ప్రయత్నం చేస్తుందని, తెలుగుదేశం హయాంలో నిర్మించిన భోగాపురం ఎయిర్పోర్టుకు, భావనపాడు పోర్టుకు పేరులు మార్చి మళ్లీ శంకుస్థాపన చేశారని, జగన్ అధికారంలోకొస్తే శ్రీకాకుళం పేరు కూడా మార్చేస్తాడని విశాఖలో రైల్వే జోన్కి భూమి ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని దుయ్యబెట్టారు. విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయంతోనే జరుగుతుందని, రాష్ట్రంలో జర్నలిస్టులపై కూడా దాడులకు తెగబడుతున్నారని, జగన్ సభలకు పోలీసులు తప్ప మనుషులు కనిపించడం లేదని, జగన్ అర్జునుడు కాదని అక్రమార్కుడు అని అన్నారు.

శ్రీకాకుళం జిల్లాలో రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆక్రమణకు పాల్పడుతున్నారని, గతంలో విశాఖపట్నంలో ఆయన పాత్ర బయటపడిందని, ధర్మాన సోదరులు ఇసుక ర్యాంపులను కొడుకుల చేతుల్లో పెట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. రెవెన్యూ మంత్రి 70 ఎకరాలు విస్తీర్ణంలో లేఅవుట్ వేశారని దానిని అమ్ముకుంటున్నారని,పాత్రుని వలసలో పేదల కోసం భూములు కొనుగోలు చేసి బినామీలు పేరుతో కోట్ల బొక్కారని ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన మరో అవినీతి తిమింగలం తమ్మినేని సీతారాంఅని అక్రమార్జనపై ఆయన కుటుంబానికి ప్రత్యేక శ్రద్ధ ఉందని, సీతారాం సతీమణి తనయుడును ప్రసన్నం చేసుకుంటే పనులు జరుగుతాయని అన్నారు. టెక్కలి లో ఉన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తిట్లు బూతులు అందరికీ తెలుసునని అచ్చం నాయన ఓడిస్తానని ప్రగల్భాలు పలుకుతున్నాడని అది సాధ్యమా తమ్ముళ్లు అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అనకొండ అప్పల రాజు పలాసలో కొండలని మింగేస్తున్నారని ప్రజల సంక్షేమంపై కన్నెత్తి చూడని అప్పలరాజు ఆడబిడ్డ శిరీష పోరాటం చేస్తూ ఉంటే అనేకమైన కేసులు పెడుతున్నారని, పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వల్ల అక్కడ అశాంతి నెలకొందని, నరసన్నపేట నియోజకవర్గశాసనసభ్యుడు కృష్ణ దాస్ తన ఇద్దరు కొడుకులకి సతీమణికి,నరసన్నపేటలో దురాక్రమణులు పెరిగి ప్రభుత్వ పార్కులను ధ్వంసం చేసే స్థాయికి చేరారని, భూ కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆరోపించారు. శ్రీకాకుళం జిల్లా అధికార పార్టీ శాసనసభ్యులు ఒక్కొక్కరికి ఒక్కొక్క అవినీతి అక్రమాల చరిత్ర ఉందని అటువంటి వారి పాలనలో శ్రీకాకుళం జిల్లా 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిందని ఆరోపించారు.

శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు పేరు చెబితే సభలో కేరింతలు వినిపించడంతో పులిబిడ్డ పులిబిడ్డ అని చంద్రబాబు కితాబు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీకాకుళం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని జీడి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామని నదులు అనుసంధానం చేస్తామని అన్నారు. టెక్కలిలో మెడికల్ కళాశాల నిర్మిస్తామని కళింగవైశ్యులను ఓబీసీ లో చేర్చేందుకు సిద్ధమని ప్రకటించారు. బీసీలకు న్యాయం చేస్తామని మత్స్యకారులకు అండగా ఉంటామని మత్స్యకార వర్గానికి ఎమ్మెల్సీ సీటు ఇచ్చి గౌరవిస్తామని ప్రకటించారు.

జగన్ ఉత్తరాంధ్ర ద్రోహిగా పేర్కొంటూ ఉత్తరాంధ్ర పై పెత్తనం చేయడానికి జగన్ ప్రయత్నించడాన్ని ఉత్తరాంధ్రవాసులు ముక్తకంఠంతో ఎదిరించాలని రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిస్తూ ప్రసంగించారు. సంపద సృష్టించని జగన్ సంక్షేమం పేరిట రాష్ట్ర భవిష్యత్తును తాకట్టుపెట్టి ప్రతి ఒక్కరిపై అప్పును రుద్దే ప్రయత్నం చేశాడని, రాష్ట్ర అభివృద్ధి 30 ఏళ్ల వెనక్కు మరిలిపోయిందని, ఒక్క ప్రాజెక్టు నిర్మించలేని ముఖ్యమంత్రిగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయారని చంద్రబాబు అన్నారు. విధ్వంసమే పరమావధిగా అభివృద్ధి లేకుండా గాలిలో తిరగడానికి హెలికాప్టర్లు, బుల్లెట్ ప్రూఫ్ బస్సులతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పాలన సాగిస్తూ ఉన్న జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డి కలియుగ భస్మాసురుడని, సహజ వనరులను దోపిడీ చేయడానికి వైకాపా ముఠా తిరుగుతుందని రాష్ట్ర ప్రజలు గమనించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. నీచపు రాజకీయాలతో అబద్ధపు మాటలతో అధికారాన్ని చేపట్టిన జగన్ పేద బడుగు బలహీనవర్గాల, నిరుద్యోగ యువత భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టారని రాష్ట్ర భవిష్యత్తుకు తెలుగుదేశం పార్టీ అధికారం అత్యంత అవసరమని తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వైసీపీలోకి పీలాగోవింద్?

**మొదటి పేజీ తరువాయి**

గోవింద్ అసంతృప్తిగా ఉన్న విషయం తెలి సిందే. ఆదివారం చంద్రబాబు పిలిచి గోవింద్ తో మాట్లాడి బుజ్జగించారు. అధికారంలోకి వచ్చాక సమున్నత స్థానాన్ని ఇస్తామని హామీ ఇచ్చారు. అయినా మరో ఐదేళ్ల పాటు క్రియాశీలక రాజకీయాల్లో లేకుండా సమయం వృథా చేసుకోలేనని గోవింద్ తన అనుయాయులతో చెప్పినట్టు తెలిసింది. ఇదే సమయంలో వైసీపీ నుంచి బంపర్ ఆఫర్ ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. వైసీపీలో చేరితే అనకాపల్లి పార్లమెంటు సీటు ఖాయం అని భరోసా వచ్చినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో పార్టీ మారే విషయమై ఇప్పటికే ఆయన తన ముఖ్య అనుచరులతో చర్చలు జరుపుతున్నట్టు సమా చారం. ఈ క్రమంలోనే మంగళవారం అనకాపల్లిలో తన అనుచరవర్గం, అభిమానులతో సమా వేశం కానున్నట్టు తెలిసింది. అనకాపల్లి శాసనసభ స్థానానికి టీడీపీ టికెట్టు ఆశించిన పీలా గోవిందుకు ఆశాభంగం ఎదురైంది. ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించడమే కాకుండా ఆ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ పేరును ప్రకటించారు. దీంతో టీడీపీ క్యాడర్ అసం తృప్తికి లోనయ్యింది. ఒకట్రెండు రోజుల్లో వైసీపీలో పీలా చేరికపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది

# లోకం ఒంటరేనా..?

**మొదటి పేజీ తరువాయి**

కేటాయించారు. దీంతో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహంతో ఉన్నారు.ఎంత ఖర్చైన పర్వాలేదు కానీ బంగార్రాజు ను గెలిపించుకుంటామని శపథం చేస్తున్నారు.నెల్లిమర్ల నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ అగ్ర నాయకులు కర్రోతు బంగార్రాజు, కడగల ఆనంద కుమార్, కంది చంద్ర శేఖర్, సువ్వాడ రవి శేఖర్ లాంటి అగ్ర నేతలు ఆయా మండలాల్లో నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. నాయకులు కార్యకర్తలు నెల్లిమర్ల నియోజకవర్గం ను తెలుగుదేశం పార్టీ కి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు.టిక్కెట్ అయితే అపగలిగారు గాని కర్రోతు గెలుపును ఆపలేరని సోషల్ మీడియాలో స్టేటస్ లు పెడుతున్నారు.దీంతో నెల్లిమర్ల నియోజకవర్గంలో ఇండిపెండెంట్ గానే అయినా పోటీకి దింపి గెలిపించాలనే ఆలోచనలో ఉన్నట్లు సోషల్ మీడియాలో పెట్టిన మెసేజ్ లు బట్టి తెలుస్తోంది.కర్రోతు బంగార్రాజు సోదరుడు కర్రోతు సత్యనారాయణ భోగాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో జరిగిన సమావేశం లో ఎంత ఖర్చు అయినా పర్వాలేదు భరిస్తాము మా సోదరుడికి టిక్కెట్ ఇవ్వండి అని బహిరంగంగానే ప్రకటించారు.దీంతో నెల్లిమర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు సహకరించమని చెప్పకనే చెప్పినట్లు అయ్యింది.ఈ నేపథ్యంలో తెలుగుదేశం, జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి లోకం మాధవి ఒంటరి అయిపోయినట్టే అన్న చర్చ జరుగుతోంది

# ఫ్లోటింగ్ బ్రిడ్జి ఫటా ఫట్!

**మొదటి పేజీ తరువాయి**

సమయంలో ఎవరు లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పినట్టుగా చెప్పుకుంటున్నారు. ఫ్లోటింగ్ బ్రిడ్జి తెగిపోవడంతో మళ్లీ దాన్ని పునరుద్ధరించినా దానిపైకి ఎక్కాలంటేనే పర్యాటకులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆదివారం మధ్యాహ్నం అట్టహాసంగా ఆర్కే బీచ్ లో ఫ్లోటింగ్ బ్రిడ్జి ను ప్రారంభించిన రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి, మంత్రులు అమరనాథ్, వీఎంఆర్‌డీఏ కమిషనర్ మల్లికార్జున తదితరులంతా ఈ బ్రిడ్జి నిర్మాణంపై పొగడ్తలు కురిపించారు.

**ఫ్లోటింగ్ బ్రిడ్జి తెగిపోలేదు...వివరణ ఇచ్చిన అధికారులు..!**

విశాఖ ఫ్లోటింగ్ బ్రిడ్జి తెగిపోలేదని కలెక్టర్, వీఎంఆర్డీఏ కమిషనర్ మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. బ్రిడ్జిపైకి సోమవారం నుంచే సందర్శకులను అనుమతించాలనుకున్నా కుదరలేదని, నిర్వాహకులు పాయింట్ వద్ద బ్రిడ్జ్ నుంచి విడదీసి దాని పటిష్టతను పరిశీలించామన్నారు. అలల తాకిడి ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తరహా సాంకేతిక పరిశీలన రెగ్యులర్ గా చేయాల్సి ఉందని, టీ పోయింట్ వద్ద సిబ్బంది బ్రిడ్జిని విడదీసిన వీడియోను ఆయన విడుదల చేశారు. సోషల్ మీడియాల్లో అనవసరంగా లేనిపోని రాద్ధాంతం చేస్తున్నారని, ఫ్లోటింగ్ బ్రిడ్జి వాళ్ళ పర్యాటకుల కు ఎటువంటి ప్రమాదం ఉండదని వెల్లడించారు. బ్రిడ్జి చుట్టూ ఎప్పటికప్పుడు షి సీమార్స్,బోట్లు తిరుగుతూ ఉంటాయని, ముందస్తు మైంటైన్స్ తో ట్రయిల్ రన్ వేశామన్నారు. ప్రజలకు మీడియాకు అర్థమయ్యేల వీడియో విడుదల చేస్తూ దానిలో చూపిస్తూ వివరించారు.

## నేడు కేంద్ర మంత్రి

# రాజనాధ్ సింగ్ రాక

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్ :కేంద్ర మంత్రి రాజనాధ్ సింగ్ మంగళవారం విశాఖలో పర్యటిస్తున్నారు. ఈ విషయాన్ని ఎంపీ జి వి ఎల్ నరసింహా రావు పార్టీ కార్యాలయంలో సోమవారం ప్రకటించారు. వచ్చే ఎన్నికల సమయంలో బిజెపి సన్నాహక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. విశాఖ వాసులకు ఇదో గొప్ప అవకాశంగా పేర్కొన్నారు. వయో శ్రీ యోజన పథకం కింద వృద్ధులకు మేలు చేస్తున్నామన్నారు. హిందూస్తాన్ షిప్ యార్డ్ కి రూ. 20 వేల కోట్ల ఆర్డర్స్ వచ్చాయని, దిగుమతి ఎగుమతులతో మరో రూ. 20 వేల కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ 5 పార్లమెంట్ నియోజక వర్గాలు కలిపి ఒక క్లస్టర్ గా చేసి విశాఖలో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రాజనాధ్ సింగ్ వస్తున్నారని వెల్లడించారు. త్వరలో ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా లు కూడా విశాఖకు వస్తారన్నారు. ఎన్ ఏ ఓ బి, ఎన్ ఎస్ టి ఎల్ విస్తరణ అంశాలు మీద దృష్టి పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పలువురు పాల్గొన్నారు.

# ఉన్మాద ప్రేలాపన కట్టి పెట్టు బాబూ!

**మొదటి పేజీ తరువాయి**

కృష్ణదాస్ తీవ్రంగా ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలో సోమవారం టీడీపీ నిర్వహించిన రా కదలిరా సభలో చంద్రబాబు విమర్శలపై న కృష్ణదాస్ ఒక ప్రకటనలో ఘాటుగా ప్రతిస్పందించారు. ప్రజలకి ప్రభుత్వం నుంచి అందించాల్సిన పథకాలే కాకుండా ప్రజల కష్టార్జితాన్ని కూడా జన్మభూమి కమిటీల ద్వారా కాజేసిన చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్న సీఎం జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తుండడం విడ్డూరంగా ఉందని తెలిపారు. జగన్ కు సంపద సృష్టించడం రాదని చెప్పే ఈయన 2014 నుంచి 2019 వరకూ సృష్టించిన సంపద ఎంతో తేల్చాలని డిమాండ్ చేశారు. ఖజానా మొత్తం ఖాళీ చేసి చేతులెత్తేసిన చవటలు ఎవరో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని పేర్కొన్నారు. విభజన వల్ల నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ ని చంద్రబాబు తన కులకోటరీతో కలిసి మరిం తగా దోచుకున్నారని అన్నారు. వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు దిక్కు లేదు అని చెప్పే చంద్రబాబు కళ్ళుమూసుకుని మాట్లాడుతున్నారని, కళ్ళు తెరిచి చూస్తే ఏ ప్రాజెక్టులు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతుందని తెలిపారు. టీడీపీ–జనసేన అధికారంలోకి వస్తే ఐదేళ్లలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని పచ్చి కబురుచెప్పే చంద్రబాబు 2014 నుంచి 2019 మధ్య కాలంలో తన కొడుకు లోకేష్ కు మంత్రి పదవి అనే ఉద్యోగాన్ని ఇచ్చారు తప్ప ఈ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత గురించి కనీసం పట్టించుకోలేదని తెలిపారు. తమ హయాంలో సచివాలయ వ్యవస్థ ద్వారా లక్షలాది మందికి ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. జిల్లాలో వైసీపీ నాయకులపై నోటికి వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. జిల్లాలో టీడీపీ నేతల అవినీతి చిట్టాలు ఎన్నో ఉన్నాయన్నారు. అవన్నీ ఈ జిల్లా ప్రజ లకు బాగా తెలుసని పేర్కొన్నారు. ఎల్లో మీడియా రాతల్నే పాట పాడుతున్న చంద్రబాబు వాటిని నిరూపించగలరా..లేనిది ఉన్నట్టు బుకాయిస్తే మీ మోస పూరిత మాటలను నమ్మడానికి ఎవరు సిద్ధంగా లేరని కృష్ణదాస్ విమర్శించారు.

# ఈ ఎన్నికలు దోపిడీ దొంగలకు సామాన్యులకు మధ్య జరిగే యుద్ధం

మొదటి పేజీ తరువాయి

సభ, నియోజకవర్గ వైసిపి కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సుబ్బారెడ్డి మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఎంత పెద్ద ఎత్తున జరిగాయో ప్రజలు గమనించారని, ప్రతిపక్షాలు మాత్రం ఈ పథకాలపై దుష్ప్రచారం సాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం పథకాలు పేరుతో డబ్బులు దుబారా చేస్తోందని మాట్లాడుతున్న ప్రతిపక్షాలు వాళ్ళు అధికారంలోకి వస్తే ఇంతకన్నా పెద్ద ఎత్తున పథకాలను అమలు చేస్తామని ఎలా చెబుతున్నారని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. ప్రజలను ఏదో విధంగా మభ్యపెట్టి ఓట్లు రాబట్టుకోవాలని చూస్తున్న ప్రతిపక్షాల ఆటలు సాగవని తిరిగి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఇందుకు పార్టీ శ్రేణులన్నీ శ్రమించాలని ఆయన సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో నిధులను స్వాహా చేసి జైలుకు వెళ్లిన చంద్రబాబును ప్రజలు నమ్మరని ఆయన అన్నారు. పేదల జీవితాలు బాగుపడాలంటే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో కొనసాగాలని సుబ్బారెడ్డి సూచించారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని యువతను ప్రోత్సహిస్తూ వచ్చారని, వారికే వివిధ రాజకీయ పదవులు అప్పగించారని సుబ్బారెడ్డి తెలియజేశారు. రాష్ట్రంలో విద్య, వైద్య రంగాన్ని పూర్తిస్థాయిలో మెరుగుపరిచిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో అనకాపల్లి నియోజకవర్గం నుంచి భరత్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మంత్రి అమర్నాథ్ కు తగిన గౌరవమే లభిస్తుంది

ఇదిలా ఉండగా పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను వై వి సుబ్బారెడ్డి ప్రశంసలతో ముంచేత్తారు. అమర్నాథ్ అంటే జగన్మోహన్ రెడ్డికి అత్యంత ఇష్టమని, 2014లో అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి పోటీ చేయమని ప్రోత్సహించింది జగన్మోహన్ రెడ్డి అని, 2019లో అనకాపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసే అవకాశం కల్పించడంతోపాటు మంత్రిని చేసి, అమర్నాథ్ పట్ల ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని సుబ్బారెడ్డి చెప్పారు. జగన్మోహన్ రెడ్డికి అత్యంత అభిమాన పాత్రుడైన అమర్నాథ్కు డిప్యూటీ పదవి ఇచ్చి అభ్యర్థులను గెలిపించే బాధ్యతను అమర్నాథ్ కు అప్పగించారంటే ఆయనపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న నమ్మకం ఏమిటో అర్థం చేసుకోవచ్చని అన్నారు. అమర్నాథ్ను జగన్మోహన్ రెడ్డి గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారని ఆయనకు సముచితస్థానమే లభిస్తుందని సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ భీమిలి, దెందులూరు, రాప్తాడు సిద్ధం సభలకు వచ్చిన జనాన్ని చూసి ప్రతిపక్షాలకు మతి భ్రమించిందని, ఈ సభల ద్వారా పార్టీ శ్రేణులంతా ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకువస్తామంటూ భరోసా కల్పించారని అన్నారు. రానున్న ఎన్నికలు పెత్తందారులకు, పేదవాడికి మధ్య జరిగే యుద్ధమని ఈ యుద్ధంలో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పక్షాన నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లిలో ప్రతిపక్ష పార్టీలు నాయకత్వం ఏ విధంగా ఉందో ఇప్పటికే ప్రజలకు అర్థమైందని అమర్నాథ్ అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలుగా అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి వేధింపులు, కష్టాలు లేకుండా సుపరిపాలన సాగిందని, ఇదే రకమైన పరిపాలన కొనసాగాలంటే మళ్ళీ అనకాపల్లిలో వైసిపి అభ్యర్థిని గెలిపించాలని మంత్రి అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ అనకాపల్లిలో సభ నిర్వహించలేక నాగులపల్లిలో ఏర్పాటు చేసుకున్నాడు అంటే ఆ పార్టీ ఎంత దయనీయ పరిస్థితిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. ఫ్యాన్ ఇంట్లో ఉండాలి, గ్లాస్ సింక్ లో ఉండాలి. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకే ఓటెయ్యాలి అని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ నాలాంటి సామాన్యుడికి రాజ్యసభలో స్థానం కల్పించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎప్పుడైనా ఇటువంటి సాహసం చేయగలిగారా? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో జనసేన టిడిపి పార్టీలకు డిపాజిట్లు కూడా రావని ఎద్దేవా చేశారు. అనకాపల్లి ఎంపీ బీశెట్టి వెంకట సత్యవతి మాట్లాడుతూ ఎన్నికలు ఎంత వేగంగా వస్తాయోనని ప్రజలు, పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నారని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆరాటపడుతున్నారని అన్నారు. వివిధ పార్టీలతో పొత్తు పెట్టుకున్న చంద్రబాబు నాయుడు ధైర్యంగా అభ్యర్థులు జాబితాను ప్రకటించలేకపోతున్నాడని అదే జగన్మోహన్ రెడ్డి ఒంటరిగా ఎన్నికల బరిలో ఉంటూ అభ్యర్థుల జాబితాను ధైర్యంగా ప్రకటించారని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని, ప్రజలంతా వైసిపి పక్షాన ఉన్నారని ఆమె అన్నారు. రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ మాట్లాడుతూ ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్మోహన్ రెడ్డి పై దండయాత్ర చేస్తున్నాయని, వాళ్ళు ఎన్ని కుట్రలు పన్నిన జగన్మోహన్ రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తారని స్పష్టం చేశారు. ఎటువంటి లంచాలు లేకుండా ప్రభుత్వం పథకాలను ఇంటింటికి చేరవేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు మళ్లీ ఆదరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని గెలిపించేందుకు కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని కోరారు. అంతేకాకుండా ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని దిలీప్ కుమార్ కోరారు. అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త భరత్ కుమార్ మాట్లాడుతూ తనను నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించిన తర్వాత నియోజకవర్గం లోని పలు గ్రామాలలో పర్యటించానని, ఈ సందర్భంగా ప్రజల కళ్ళల్లో ఆనందం చూశానని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో తాము ఆర్థికంగా బలపడ్డామని, ఆయన మా గుండెల్లో ఉన్నారని ప్రజలు చెప్పడాన్ని చూస్తుంటే మళ్ళీ ఈ ఎన్నికల్లో వైసీపీ విజయ డంకా మోగిస్తుంది చెప్పటంలో ఏ మాత్రం సందేహం లేదులే అని అన్నారు. పార్టీ కార్యకర్తలకు తాను అన్నివేళలా అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను చూసుకుంటానని భరత్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు అధ్యక్షత వహించగా, వైఎస్ఆర్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ ఈ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, మండల పరిషత్ అధ్యక్షులు గొర్లి సూరిబాబు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార

## పి.ఎల్ పురం,నామవరం గ్రామాల్లో అండర్ పాస్ బ్రిడ్జిలు ప్రారంభం




పాయకరావుపేట ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్:కేంద్ర ప్రభుత్వం అమృత్సర్ స్టేషన్ పథకంలో భాగంగా మండలంలోని పి.యల్ పురం,నామవరం గ్రామాల్లో రైల్వే ట్రాక్ వద్ద నిర్మించిన అండర్ పాస్ బ్రిడ్జిలను సోమవారం రైల్వే అధికారులు ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా అదే సమయంలో ఇక్కడ రైల్వే అధికారులు రవితేజ ఏ.డి.ఈ ఆపరేషన్స్ విజయవాడ పి.ఎల్ పురం అండర్ పాస్ బ్రిడ్జ్ ను,దక్షిణ మధ్య రైల్వే ఏపీవో శైలు సుధాకర్ నామవరం అండర్ పాస్ బ్రిడ్జను ప్రారంభించారు.ప్రారంభోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ఎస్.ప్రకాష్,డి.రోజా,మస్తాన్ వల్లి,సి.ఐ అప్పలరాజు,ఎంపీడీవో కే.స్వప్న,డిప్యూటీ తహసిల్దార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, పి.ఎల్ పురం సర్పంచ్ పడాల సోమన్న దొర,నామవరం సర్పంచ్ కురందాసు శివ,వేముల వెంకటేశ్వరరావు,బిజెపి కన్వీనర్ శ్రీ రంగం రమేష్ తదితరులు పాల్గొన్నా

## వైభవంగా నల్లమారమ్మ సారె ఊరేగింపు

**భక్తి శ్రద్ధలతో రకరకాల పిండి వంటకాలతో పురవీధుల్లో భక్తులు**



అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలం పిసినికాడ గ్రామ పంచాయతీ శివారు బీఆర్టీ కాలనీలో నల్లమారమ్మ తల్లి సారె ఊరేగింపు కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో సోమవారం నిర్వహించారు. రకరకాల పిండి వంటకాలు, పండ్లు ఫలాలతో గ్రామంలోని మహిళలు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి గ్రామ పుర వీధుల్లో ఊరేగించి ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ.

## రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న లోకం మాధవి



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 26(మేజర్ న్యూస్ ):నెల్లిమర్ల నియోజకవర్గం నెలివాడ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి 9వ వార్షికోత్సవ వేడుకల్లో సోమవారం లోకం మాధవి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజల్లో మమేకమైన నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన టిడిపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మన లోకం మాధవమ్మ. అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గ తరఫున జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా ఎంపికైన సందర్భంగా మాధవమ్మకు ప్రజలు శుభాకాంక్షలు తెలిపి తమకున్న సమస్యలను తెలియజేస్తూ మీరు తప్పకుండా వస్తే అభివృద్ధి పాటు ఆచరణ తప్పకుండా జరుగుతుందని ప్రజలు ఎంతో నమ్మకంగా తెలియజేశారు.

# నేడు నల్లమారమ్మ జాతర

**చుట్టుపక్కల ఏడు గ్రామాల గ్రామ దేవత నల్లమారమ్మ తల్లి**

**భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అమ్మవారు**

**భారీ విద్యుత్ అలంకరణలు, స్టేజి ప్రోగ్రాములు, సాంస్కృతిక కార్యక్రమాలు**



అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: భక్తుల కోరిన కోర్కెలు తీర్చే బంగారు తల్లి మా నల్ల మారమ్మ తల్లి. మండలంలోని సత్యనారాయణపురం, రామాపురం, రామభద్రాపురం, బీఆర్టీ కాలనీ తదితర గ్రామాల్లో అమ్మవారి ఆలయాలు నిర్మించి చుట్టుపక్కల ఏడు గ్రామాలకు గ్రామ దేవతగా సుమారు 40 ఏళ్ళుగా నల్లమారమ్మ తల్లి పూజలందుకుంటున్నది. ప్రతి ఏటా మాఘ పౌర్ణమి తదుపరి వచ్చే మొదటి మంగళవారం నాడు అమ్మవారి జాతర ను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు ఆయా ఆలయ కమిటీ సభ్యులు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నేల వేషాలు, ఊరంతా విద్యుత్ అలంకరణలు, భారీ మందుగుండు సామాగ్రి నడుమ చూపురులకు కన్నుల పండువగా వేలాది మంది భక్తుల రద్దీతో చాలా సందడిగా సాగుతుంది ఈ జాతర. కొత్తూరు జంక్షన్ మొదలుకొని కృష్ణాపురం, రామాపురం, ఉడా కాలనీ, బీఆర్టీ కాలనీ శివారు వరకు రహదారి నిండా విద్యుత్ అలంకరణలు, కళ్ళు చెదిరేలా ఆయా గ్రామాల మొదలు శివార్లలో భారీ విద్యుత్ అలంకరణలతో అర్చిలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు, జానపద కళా నృత్యాలు, తప్పెడగుళ్ళు, కోలాటాలు, చిడతలు తదితర వినోధ కార్యక్రమాలలో అమ్మవారి జాతర ను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులుగా స్థానిక రాజకీయ నాయకులు, సంఘ సేవకులు జాతరకు హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తానని నిర్వాహకులు తెలిపారు.



# సూర్య పార్వతీపురం

## భజన గురువులకు గౌరవ వేతనం ఇవ్వాలి

### సంఘ జిల్లా అధ్యక్షులు నాగభూషణరావు




**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి భజన గురువులకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనాన్ని చెల్లించి ఆదుకోవాలని ఆ శాఖ జిల్లా అధ్యక్షులు నాగభూషణరావు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జిల్లా లోని 15 మండలాల పరిధిలో ఉన్నటువంటి కోలాటం చెక్కభజన కాగడ భజన తప్పుడు గుళ్ళు సవర గురువు తదితర భజన గౌడవల అందరితో కలిసి పెద్ద ఎత్తున ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట తమ డిమాండ్ల సాధన కోసం నినాదాలు చేశారు. అనంతరం ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ అధికారి శ్రీ విష్ణు చరణ్ కు జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విలేకరులతో ఆ శాఖ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే క్రైస్తవ చర్చిలలో సేవలందిస్తున్న ఫాదర్ లకు గౌరవభృతిని సమకూరుస్తుందని అదే మాదిరి భజన గురువులకు నెలకు పదివేల రూపాయలకు తగ్గకుండా గౌరవ వేతనాన్ని ఇప్పించి ఆదుకోవాలని కోరమన్నారు. హిందువులకు ప్రత్యేకంగా గీతా పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అనుమతులతో సంబంధం లేకుండా హిందువుల పండుగలు అయినా వినాయక చవితి దుర్గా నవరాత్రులు జరుపుకునే అవకాశం కల్పించి హిందూ ధర్మాన్ని కాపాడాలని కోరినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల భజన గురువులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని గత 20 ఏళ్లుగా ధర్మ ప్రచారం చేయుచున్నారని ప్రభుత్వం వారికి ఆర్థిక సహకారం అందించి కాపాడాలని కోరినట్లు తెలిపారు అందుకు అధికారులు సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల భజన గురువులు ఆయా శాఖల మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైవి సుబ్బారెడ్డికి అభినందనలు తెలిపిన జడ్పీవైస్ దంపతులు




**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కోఆర్డినేట ర్ వై వి సుబ్బారెడ్డికి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుడు, సతీమణి డాక్టర్ శిరీషరాణిలు అభినందనలు తెలియజేశారు. ఈమేరకు రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీ వంగా ఎన్నికై మొట్ట మొద టిసారిగా విశాఖ పట్నం చేరుకు న్న నేపథ్యంలో స్వగృహంలో వై వి సుబ్బారెడ్డి కి జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, డాక్టర్ శిరీషరాణిలు పూల బొకేలను అందజేసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి తో జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడు పార్టీకి సంబంధించిన పలు అంశాలతో పాటు త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల పై కొద్ది సేపు చర్చించారు.

## రైల్వే స్టేషను ఆధునికీకరణ పనులకు శంఖుస్థాపన



**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** పార్వతీపురం రైల్వే స్టేషను ఆధునికీకరణ పనులకు సోమవారం శ్రీకారం చుట్టారు. అమృత్ భారత్ స్టేషను పథకంలో భాగంగా దేశ వ్యాప్తంగా రూ.41 వేల కోట్లతో ఆధనీకరించిన 554 రైల్వేస్టేషన్లు, 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ లు లను ప్రధానమంత్రి నరేంద్ర మోడి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ మాధ్యమం ద్వారా ప్రారంభం, శంఖుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ పథకంలో పార్వతీపురం రైల్వే స్టేషన్ ఉండటం విశేషం. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి శంఖుస్థాపన చేశారు. రూ.14.76 కోట్లతో ఈ పనులు జరగనున్నాయి. విశాఖపట్నం డివిజన్ లో 12 రైల్వే స్టేషన్ లు - పార్వతీపురం, సింహాచలం, కొత్తవలస, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపడ, పర్లాకిమిడి, బొబ్బిలి, రాయగడ, కోరాపుట్, అరకు, జైపూర్ ఉన్నాయి. ఈ స్టేషన్లు రూ.500 కోట్ల పెట్టుబడితో ఆధునీకరించడం జరుగుతుంది. రూ.170 కోట్ల అంచనా వ్యయంతో 4 రోడ్డు ఓవరు బ్రిడ్జిల పనులకు కూడా శంఖుస్థాపన జరిగింది. పార్వతీపురం రైల్వే స్టేషన్ లో భవనాలు ఆధునీకరణ, వెయిటింగ్ హాల్స్, కెఫేటేరియా, స్థానిక ఉత్పత్తుల విక్రయానికి స్టాల్, ఫ్లాట్ ఫార్మ్, అప్రోచ్ రోడ్డు, పార్కింగ్, పాదచారులకు దారి, లాండ్ స్కేపింగ్, ఆధునిక లైటింగ్ తదితర పనులను చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, రైల్వే అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ మాట్లాడుతూ పార్వతీపురం రైల్వే స్టేషన్ పనులు చారిత్రాత్మకం అన్నారు. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు వస్తాయని ఆయన చెప్పారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి వలన పార్వతీపురం, చుట్టు పక్కల అన్ని రంగాల్లో అభివృద్ధికి దోహదం జరుగుతుందని తద్వారా ఆర్థిక పురోగతికి నాంది పలుకుతుందని ఆయన అన్నారు. 22 ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తాయని పేర్కొన్నారు. రవాణా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, రైల్వే చీఫ్ మెకానికల్ ఇంజనీర్ కె కె పి గుప్తా, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ సంజయ్ కుమార్ మీనా, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ పి రవి కిరణ్, స్టేషన్ సూపరింటిండెంట్ పి శ్రీనివాస రావు, వివిధ పార్టీల ప్రతినిధులు డి జగదీష్, బి విజయ చంద్ర, శ్రీనివాస రావు, నిమ్మక జయరాజు, రెడ్ క్రాస్ ఛైర్మన్ డా ఎం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## బోనెల ఆధ్వర్యంలో టీడీపీలో చేరిక



**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ పార్వతిపురం నియోజకవర్గ అభ్యర్థి గోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో పట్టణంలోని ఒకటో వార్డుకు చెందిన కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. పట్టణంలో కొన్ని సంవత్సరాల క్రితం వరకు తెలుగుదేశం పార్టీకి అండదండలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి కీలకంగా ఉన్న నాయకులు ఒకటవ వార్డు మాజీ కౌన్సిలర్ ముత్యాల హారే రామ్ బాబ్జి తన సతీమణి ఉష తో కలిసి గోనెల సమక్షంలో మరల పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితోపాటు అక్కడి మరికొన్ని కుటుంబాలు తెలుగుదేశం లోకి రావడంతో జగన్నాథపురం ప్రాంతంలో పార్టీకి మరింత జోష్ పెరిగిందని ఈ సందర్భంగా నాయకులు చెప్పడం గమనార్హం. పార్టీలోకి వచ్చిన అందరికీ బోనెల సాదరంగా స్వాగతిస్తూ రానున్న రోజుల్లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్వతీపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ గెలిచే విధంగా సాయి శక్తుల కృషి చేయాలని ఆ క్రమంలో ఇతరత్రా ఆలోచనలకు తావు లేకుండా పార్టీ కోసం పని చేసిన అందరి సహాయ సహకారాలు చిత్తశుద్ధితో తీసుకుని ముందుకు వెళ్తామని అన్నారు. టిడిపి తీర్థం పుచ్చుకున్న హారేరాం బాబ్జి మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి పునరంగితం అవుతామని అలాగే విజయ్ చంద్ర గెలుపు కోసం శ్రమించి పనిచేస్తామని తెలుగుదేశం పట్ల ఆదరణ అభిమానం మరింత పెరిగే విధంగా తమ వంతు కృషి చేస్తామని భరోసా పలికారు. పార్టీ అభిమానుల అస్వస్థత తెలుసుకొని పరామర్శ... పట్టణంలోని మూడవ వార్డుకు చెందిన ఎస్ భాషా, 23వ వార్డుకు చెందిన మీసాల వెంకటరమణ తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు గత కొన్ని రోజులుగా అనారోగ్యం పాడిన పడి ఇబ్బంది పడుతున్నారు అన్న సమాచారం తెలుసుకొని నేరుగా వారి స్వగృహాలకు వెళ్లి శ్రేణులతో కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని ఆరాతీస్తూ పరామర్శించారు. బోనాల కార్యక్రమంలో పార్టీ నాయకులు బార్నాల సీతారాం టిడిపి కౌన్సిలర్ పోరాట నారాయణరావు జనసేన ప్రతినిధులు చెందకు అనిల్ కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

## టిడ్ కో ఇల్లు నిరుపేదలకు ఆర్థిక భరోసా

### నిర్మాణస్థితిని పరిశీలించిన ఎమ్మెల్యే, టిడ్‌కో చైర్మన్‌లు



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రం పార్వతీపురం మండలం అడ్డాపు శిల వద్ద నిర్మాణ పూర్తి దశలో ఉన్న టిడ్ కో ఇళ్ళు స్థితిగతులను నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు టిడ్ కో చైర్మన్ జమ్మన ప్రసన్న కుమార్ తో కలిసి సోమవారం ఉదయం పరిశీలించారు. దాదాపు 70 కోట్ల రూపా యల అంచనా వ్యయంతో నిర్మితమవుతున్న 768 టిడ్కో ఇళ్ల నిర్మాణాలు 16 బ్లాక్ లో ఆయా కుటుంబాలు నివాసం ఉండేందుకు అనువైన వాతావరణం మౌలిక సదుపాయాల కల్పన రహదారులు విద్యుత్తు తాగునీటి సదుపాయం తదితర అంశాల ఏర్పాట్లను సునిసితంగా పరిశీలించారు. అలాగే సంబంధిత శాఖ ఇంజనీరింగ్ అధికారులను మరి ఎన్ని రోజుల్లో పేదలకు గృహాలను అందించే అవకాశం ఉందని సమయం ఆసన్నమైనందున త్వరితగతిన పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు గృహాలు అందజేసే విధంగా సహకరించాలని అధికారులను ఆదేశించారు. అధికారుల సమాచారం మేరకు వారం రోజుల్లో దాదాపు 300 గృహాలు లబ్ధిదారులకు అందించే విధంగా పనులు పూర్తవుతాయని మిగిలినవి కూడా మరో వారం పది రోజుల్లో పూర్తి చేయగలుగుతామని ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పన కోసం మరింత చిత్తశుద్ధితో పనులు చేపడుతున్నట్లు అధికారులు సమాధానం ఇవ్వటంతో రానున్న వారం పది రోజుల్లో మొదటిది గృహాలు పూర్తయినవి తో పాటు పనులు జరుగుతున్న ఇళ్లను కూడా లబ్ధిదారులకు అందజేసి తదనంతరం సకాలంలో అసంపూర్తి పనులు పూర్తి చేసి గృహస్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నాయకులు సెలవిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జోగారావు చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా సొంత ఇంటి కలను నిజం చేస్తున్న దిశగా ముందుకు వెళ్తున్న యద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు దిశా నిర్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా టిడ్ కో అపార్ట్మెంట్ల నిర్మాణాలు జోరెందుకొని లక్ష చేతన తీసుక ముందుకు వెళుతున్నామని గుర్తు చేశారు గృహప్రవేశాలు అనంతరం కుటుంబాలకు ఇబ్బంది తలెత్తకుండా పూర్తిస్థాయిలో నాణ్యతాపరమైన పనులను చేపట్టి మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి వైస్ చైర్మన్లు హిందూపూర్ గణేష్ కొండపల్లి రుక్మిణి లతోపాటు ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలు జేఏసీ కన్వీనర్ గొర్రెల మాధవరావు వివిధ వార్డుల కౌన్సిలర్ సభ్యులు ప్రజాప్రతినిధులు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
విజయనగరం

# జనసేనకు టికెట్ కేటాయించడంతో తేదేపాలో అసమ్మతి సెగలు

**- బీసీ సామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తేనే గెలుపు సాధ్యమన్న టిడిపి నాయకులు**

**- బంగారు రాజుకు టికెట్ కేటాయింపు పై పునరాలోచించుకుంటే పదవులకు రాజీనామాలు చేసేందుకు సిద్ధమన్న నాయకులు**



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** తెదేపా- జనసేన ఉమ్మడి అభ్యర్థిగా నెల్లిమర్ల అసెంబ్లీ స్థానానికి జనసేన తరపున లోకం మాధవికి టికెట్ కేటాయించడంపై పూసపాటిరేగ మండలానికి చెందిన తెదేపా నాయకులు బగ్గుమన్నారు. టికెట్ విషయంలో చంద్రబాబు పునరాలోచన చేయాలని లేకుంటే తమ పదవులకు రాజీనామా చేయడంతో పాటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు కూడా వెనుకడుకోమని తెదేపా నాయకులు పూసపాటిరేగలో నిర్వహించిన సమావేశంలో నాయకులు తమ నిరసన గళాన్ని వినిపించారు. తెదేపా విజయనగరం పార్లమెంటు ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి సభ్యుడైన ఆకిరి ప్రసాదరావు మాట్లాడుతూ నెల్లిమర్ల నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వారే తెదేపా తరుపున పోటీ చేసి గెలుస్తున్నారని, తెదేపా- జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఓసి కి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇదే టిక్కెట్ ను జనసేన కాకుండా తెదేపాకు ఇచ్చి ఉంటే గెలిపించు తీరుతామన్న ధీమా ఉండేదని జనసేన కు టికెట్ కేటాయించడం వల్ల తమ ఆశలకు ఆవిరైనట్లు అయిందన్నారు. మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు, రెల్లివలస సర్పంచు ప్రతినిధి అయిన ఇజ్రోతు ఈశ్వర్ రావు మాట్లాడుతూ టిడిపిలో ఉన్న నాయకులకు అన్యాయం జరిగినందున భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను మండల పార్టీ నాయకులతో చర్చించి తెలుపుతామన్నారు. అదే విధంగా టిక్కెట్ ఆశించి భంగపడిన బంగార్రాజు ఏ నిర్ణయం తీసుకుంటారో దానికి కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా అన్నారు. వెంపడాపు సూర్యనారాయణ మాట్లాడుతూ బంగారు రాజు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని, ఇందుకుగాను పార్టీ తరపున తమ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, తామే పోటీ చేసేందుకు సిద్ధమవుతామన్నారు. రాష్ట్ర మత్స్యకార నాయకుడు దంగా భూలోక మాట్లాడుతూ తెదేపా అధిష్టానం ఒక్క మాట కూడా చెప్పకుండా జనసేనకు టిక్కెట్ కేటాయించడం బాధాకరమన్నారు. రాష్ట్ర మత్స్యకార కార్యదర్శి సింహాచలం మాట్లాడుతూ కచ్చితంగా టికెట్ను టిడిపికి కేటాయించి ఉంటే ఎమ్మెల్యేగా బహుమతిని అందించి ఉండవారమని టికెట్టు జనసేన కేటాయించడం వల్ల నియోజకవర్గంలో టిడిపి నిరాశపరిచినట్లయితే అన్నారు. మరో నాయకుడు కూనిశెట్టి గోవిందరావు మాట్లాడుతూ బంగారు రాజు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుంటూ పార్టీని ముందుకు నడిపించారని ఇటువంటి సమయంలో బంగార్రాజుకు అన్యాయం చేయడం తగదు అన్నారు. నెల్లిమర్ల నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు హరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో బంగార్రాజు నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు చేపట్టాక పార్టీ అభివృద్ధికి పాటు పడ్డారని, చంద్రబాబు పవను నిర్వహించిన మొట్టమొదటి సభ పోలిపల్లిలో నిర్వహించగా బంగారు రాసే విజయవంతం చేశారని, అలాగే నీలిమరలో లోకేష్ నిర్వహించిన సభను బంగారు రాజు విజయవంతం చేయడం గుర్తు లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా తెదేపా అధిష్టానం పునర్ ఆలోచించుకుంటే తమ పదవులకు రాజీనామా చేస్తానంటూ హరిబాబు హెచ్చరించారు. మండల తెదేపా మహిళ అధ్యక్షురాలు మంగమ్మ మాట్లాడుతూ తెదేపాకు టికెట్ కేటాయించకపోవడం వలన తెదేపా కనుమరుగు అవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధిష్టానం పునర్ ఆలోచించుకుంటే తమ పదవులకు రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.

## రైతులంతా ఈ కేవైసీ చేయాలి



**రామభద్రపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వంలో రైతులకు అందిస్తున్న రైతు భరోసా కోసం చేయని రైతులంతా ఈ కేవైసీ చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఏడి మజ్జి శ్యాంసుందర్ తెలిపారు మండల వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కేవైసీ చేయని రైతులకు కేంద్రం అందించే ప్రోత్సాహం అందుకని ఈనెల 28 తేదీన కేంద్రం పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత 2000 విడుదల చేస్తున్నారని దీని కోసం ప్రతి ఒక్కరు రైతు ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించారు అలాగే వ డ్డీ లేని పంట రుణాల కోసం రైతులకు నిధులు విడుదల చేస్తారని తెలిపారు ఈ సమావేశంలో ఏవో వెంకటప్పయ్య వ్యవసాయ శాఖ ఉద్యోగి కొండలరావు పాల్గొన్నారు

## పోలియో రహిత సమాజాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాలి

**: మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి**



**బొబ్బిలి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పట్టణం లో పోలియో రహిత సమాజాన్ని సాధించేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు సోమవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి అధ్యక్షతన సంఘ వీధి, గొల్లపల్లి మరియు సాయి నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల డాక్టర్లు, హెల్త్ అడ్వైజర్లు, అన్ని సచివాలయాల వార్డు హెల్త్ సెక్రటరీలు మరియు అంగన్వాడీ టీచర్లతో పల్స్ పోలియో కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం తే. 03.03.2024ది నుండి తే.05.03.2024ది వరకు నిర్వహించబడుతుందని, సదరు కార్యక్రమంలో అప్పుడే పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరంల వయసు గల వారందరికీ నిర్దేశించబడిన కేంద్రాలలో, బస్టాండు మరియు రైల్వే స్టేషన్లలో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేశారు. సదరు కార్యక్రమంలో 0 నుండి 5 సంవత్సరములు గల ప్రతి ఒక్క శిశువు వినియోగించుకునేలా చేసి పోలియో రహిత సమాజాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంఘ వీధి యుపిహెచ్ డాక్టర్ శ్రీ మూడడ్ల వెంకట శ్యామ్, గొల్లపల్లి యు పి హెచ్ సి డాక్టర్ శ్రీమతి కిమిడి అమిత, సాయి నగర్ యు పి హెచ్ సి డాక్టర్ శ్రీ గొంగాడ సాయికుమార్ మరియు మునిసిపల్ మేనేజర్ శ్రీ బి.యం. శివప్రసాద్ పాల్గొన్నారు.

## 16 కోట్లు రూపాయలతో బొబ్బిలి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు



**బొబ్బిలి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** బొబ్బిలి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు 16 కోట్లు రూపాయల తో చేపట్టడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని బొబ్బిలి ఎంపి బెల్లాన చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు బొబ్బిలి లో అమృత్ భారత్ పథకం లో భాగం గా ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని చెప్పారు. మన జిల్లా లో చీపురుపల్లి, విజయనగరం, బొబ్బిలి తదితర రైల్వే స్టేషన్ ను ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన పట్ల విశ్వాసం తో ఎంపి గా బాధ్యతలు చేపట్టి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వం లో తాను పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. బొబ్బిలి లో ఉన్న అండర్ గ్రౌండ్ తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో బొబ్బిలి రైల్వే స్టేషన్ నిరమించారని, నేడు కొత్తగా భవన నిర్మా ణం పనులు చేపట్టడం అభినందనీయం అని తెలిపారు. ఎంపి చంద్రశేఖర్ ద్వారా కాశీ కి వారణాసి రైలు ను కొత్త గా వేయించడం జరిగిందని గుర్తు చేశారు. అలాగే రాయగడ, గుంటూరు రైలును విజయవాడ వెళ్ళేందుకు టైమింగ్ మార్పు చేయాలని కోరారు. బిజెపి నాయకులు రెడ్డి పావని మాట్లా డుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరు తుందని అన్నారు. బిజెపి బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జి మరిశర్ల రామారా వు మాట్లాడుతూ కేంద్రం లో బిజెపి ప్రభుత్వం నకు మద్దతు గా ప్రజలు నిలబడాలని పిలుపు నిచ్చారు. మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ మాట్లాడుతూ బొబ్బిలి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు తో ప్రయాణీకుల కు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. అనంతరం విద్యార్థులు కు నిరవ హించిన క్వాంటిటేటివ్ లో గెలుపొందిన వారికి బహుమతులు ను అంద జేసారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**తగరపువలసలో వాలంటీర్లుకు వందనం**

## కార్యక్రమంలో పాల్గొన్న అవంతి



**తగరపువలస, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గం భీమిలి మండలం జీవీఎంసీ పరిధిలో 1,2, మరియు 3 వార్డుల లో వాలంటీర్లుకు వందనం కార్యక్రమం లో బీమిలి శాసన సభ్యులు మొత్తంశెట్టి శ్రీనివా స్ రావు పాలొగొన్నారు. సచివాలయం పరిధిలో వార్డు వాలంటీర్లుకు సేవ రత్న, సేవా వజ్ర, సేవా మిత్ర అవార్డు లు పొందిన వారికీ అవార్డులు అందజేశారు. తగరపువలస బాలాజీ నగర్ చెందిన కుప్ప రమణ కు సేవా వజ్రం అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది అని రమణకు అభినందనలు తెలియజేసారు. అవంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 36 సచివాలయాలు సందర్శన చేశాను అని రాష్టం లో ఏ ఎమ్మెల్యే కూడా ఇంతగా పనిచేయ్యిలేదు అన్నారు. జీవీఎంసీ లో 4వార్డులకు ఈ 5సంవత్సరలు 488 కోట్లు ఖర్చు చేసాము అని తెలియజేసారు. 1 ఒక రూపాయి లంచం తీసుకోకుండా అవినీతి లేని పాలన అందించామని అవంతి తెలియజేశారు. దేశంలో అన్ని రాష్ట్రంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రియల్ హీరో అని జగన్మోహన్ రెడ్డిని కొనియాడారు. ఇప్పటివరకు చిట్టివలస డ్యూయెట్ మిల్లి కార్మికులకు 36 కోట్లు ఇప్పించే ఘనత అవంతికే చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ నాలుగు వార్డులో ఉన్న ముఖ్య నాయకులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

సూర్య 17
శ్రీకాకుళం

# విభిన్న ప్రతిభావంతులకు లేప్టాప్‌లు పంపిణీ

## - ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతుల సమస్యలు తీర్చడానికి అవసరమైన సమగ్ర సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం నందు కళాశాలలో డిగ్రీ, పి.జి చదువుతున్న విభిన్న ప్రతిభావంతులు 6 గురికి లేప్టాప్ లు, ఒక్కరికి డైస్ ప్లేయర్ కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు సంయుక్తంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విభిన్న ప్రతిభావంతులతో మాట్లాడుతూ వారు చదువుతున్న కళాశాల తదితర వివరాలు పై ఆరా తీశారు. లేప్టాప్ లో ప్రత్యేక సాఫ్ట్వేర్ ఇన్స్టాల్ చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐ.టి.ఐ నుండి పి.జి వరకు చదువుకున్న, చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థిని, విద్యార్థులకు లేప్టాప్ లు కావాలంటే సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, శ్రీకాకుళం అం కార్యాలయంలో, ఆన్లైన్ లో గాని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ లేప్టాప్ పంపిణీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ మురళీ, డిఆర్డిఎ పి.డి విద్యాసాగర్, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ, సహాయ సంచాలకులు కవిత, కార్యాలయ సిబ్బంది, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27న అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామివారి హుండీ లెక్కింపు

## ఉప కమీషనర్ డి.ఎల్.వి రమేష్ బాబు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** అరసవల్లి శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవస్థానం హుండీలను ఫిబ్రవరి 27, మంగళవారం ఉదయం 8 గంటలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ సిబ్బంది, అనువంశిక ధర్మకర్త, పాలక మండలి సభ్యులు, అర్చకులు, భక్తులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో హుండీలను తెరవనున్నట్లు ఈ మేరకు సోమవారం ఉప కమీషనర్ డి.ఎల్.వి రమేష్ బాబు ఒక ప్రకటన జారీ చేశారు.

# అభ్యర్థులు నిర్ణీత సమయానికి చేరుకోవాలి

## టెట్ పరీక్షల డిపార్ట్మెంటల్ అధికారి పేడాడ దాలినాయుడు



**నరసన్నపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** నేటి నుండి ప్రారంభమవుతున్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష( టెట్ ) నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీ ఆన్లైన్ ఎగ్జామ్స్ సెంటర్ డిపార్ట్మెంటల్ అధికారిగా నియమింపబడిన నరసన్నపేట రెండవ మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు, కోర్ టెక్నాలజీ పరీక్షా కేంద్రాన్ని సోమవారం పరిశీలించారు. పరీక్ష అభ్యర్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలన చేశారు. కోర్ నిర్వహణ సంస్థ వారు పరీక్ష నిర్వహణకు అవసంమైన సౌకర్యాలని కల్పించారని సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్యర్థులు నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీ పరీక్షా కేంద్రాని నిర్ణీత సమయానికి చేరుకోవాలని, మారుతి నగర్ ఒకటవ వీధి చివరి, గొట్టిపల్లి అండర్పాస్ బ్రిడ్జి వద్ద కోర్ టెక్నాలజీ ఆన్లైన్ పరీక్ష కేంద్రం ఉందని అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించ గలరని విజ్ఞప్తి చేశారు.

# మార్చి 3వ తేదీన పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

## - ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయాలి

## - జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 03న, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయుటకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే 4,5 తేదీల లో కూడా వేయనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి సందేశం చేరేలా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. 1,79,984 మంది 5 సంవత్సరాలలోపు పిల్లలకు 1232 పోలియో బూత్ లు, 50 ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. 78 మొబైల్ టీములు, 121 సూపర్వైజర్ బృందాలుగా ఏర్పడి 3,12,000 డోసులు వేయడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయినట్లు తెలిపారు. మొబైల్ టీములు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని సంచార జాతుల వారి పిల్లలకు, ఇటుక బట్టీలు నిర్వహించు వారి పిల్లలకు, నిర్మాణ స్థలాలు మరియు ఫిషరీస్ ప్రదేశాలలో శతశాతం లక్ష్యంగా విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాదికారిణి డాక్టర్ బి మీనాక్షి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఈశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డా విద్యా సాగర్, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, రవాణా, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితో అంటగాకుతున్న పార్టీలను సాగనంపుదాం




**నరసన్నపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** కేంద్రంలో ఉన్న బిజెపి దానికి జత కడుతున్న వైసిపి,టిడిపి, జనసేన పార్టీలను సాగనంపుదాం.ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావులు పిలుపు... కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపేంతవరకు మా పోరాటాలు కొనసాగుతాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు లు అన్నారు. ఈరోజు స్థానిక క్రాంతి భవన్ సిపిఐ ఆఫీసులో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్డీఏ పాలనలో కులమత విద్వేషాలు, ఘర్షణలు పెట్రేగాయని, ప్రజాస్వామ్యానికి ముప్పు వాటిల్లిందన్నారు. పుల్వామా నుంచి మణిపూర్ లో అల్లర్ల వరకు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అనేక ఘటనలు జరిగాయని వారు గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో 2014లో అధికారంలో వచ్చిన టిడిపి, 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ కూడా కేంద్రంలోని బిజెపికి తొత్తులుగా మారాయని విమర్శించారు. 2019 ఎన్నికల్లో బిజెపితో తెగతింపులు చేసుకున్న చంద్రబాబు ఇప్పుడు ఆ పార్టీతో పోత్తు కోసం ఎందుకు తహతహలాడుతున్నారో ప్రజలకు చెప్పాలని అన్నారు. విభజన హామీల అమలులో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హొదా, పోలవరం ప్రాజెక్టు, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ వంటివి ఇవ్వకుండా నష్టం చేసిన మోడితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ జతకట్టడం దారుణమని విమర్శించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇండియా కూటమిలో కొనసాగుతున్నమని తెలిపారు. ఇండియా కూటమిని ప్రజలంతా గెలిపించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గోరు వాసుదేవరావు, జిల్లా సహాయ కార్యదర్శి అరుగుల రాము, ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, కర్ణ వీరుడు, ప్రేమ్ చందు తదితరులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు విద్యుత్ సరఫరా నిలుపుదల

**నరసన్నపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** ఉర్లాం విద్యుత్ సబ్స్టేషన్ పరిధి, కోమార్తి ఫీడర్ పరిధిలోని గ్రామాలకు 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుందని ఉర్లాం విద్యుత్ సబ్ స్టేషన్ ఏ.ఈ, పి.బాలకృష్ణ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం సహకారంతో గ్రామీణ ప్రాంత వ్యవసాయ దారులకు, వినియోగదారులకు 24 గంటలు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు విద్యుత్ లైన్లు మార్పిడి, నూతన లైన్లు ఏర్పాటు పనులు నిర్వహిస్తున్న సందర్భంగా మూడు రోజులపాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కోమార్తి యారబాడు, లింగాలపాడు, వి ఎన్ పురం, గోకయ్య వలస, చింతువానిపేట పరిసర గ్రామాలు వినియోగదారులకు విద్యుత్ సరఫరా లో ఆటంకం ఏర్పడుతుందని, వినియోగదారులందరూ సహకరించాలని ఏఈ బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ వినియోగదారులకు ఉదయం నాలుగు గంటల నుండి 10 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయబడుతుందని దీనిని వ్యవసాయదారులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబుతో మాజీ ఎమ్మెల్యే రమణమూర్తి



**నరసన్నపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన నరసన్నపేట మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. శ్రీకాకుళంలో నిర్వహిం చిన కదలిరా సభకు హాజరైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను సభా ప్రాంగణంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

# సుస్థిర అభివృద్ధి బిజెపికే సాధ్యం

## - దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మోడీ
## - బిజెపి నియోజకవర్గ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి



**నరసన్నపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ప్రజా పోరు యాత్రలో భాగంగా సోమవారం సారవకోట మండలం,కురిడింగి, కుమ్మరిగుం ట, అలుదు, తొగిరి, కిన్నెరవాడ, బుడితి బస్ స్టాండ్, బుడితి మార్కెట్ లలో నరసన్న పేట నియోజకవర్గ కన్వీనర్ గొద్దు భాగ్యలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు కె. మణెమ్మ, ప్రజా పోరుయాత్ర నియోజకవర్గ కన్వీనర్ ఎస్ కృష్ణారావు, సారవకోట మండల అధ్యక్షులు ఎస్ షణ్ముఖరావు, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు కూన అన్నయ్య, శివ సతీష్ ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాల ను వివరిస్తూ, దేశ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతు ఇచ్చి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి గత పది సంవత్స రాలలో ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా భారతదేశాన్ని నిలిపి దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మోడీని పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన పెంచాలి

## పోస్టర్లు, కరపత్రాల విడుదల చేసిన డి.ఆర్.ఓ అనిత



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మహిళలకు, యువతకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగించాలని డి.ఆర్.ఓ అనిత పేర్కొన్నారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు ఫిబ్రవరి 26 నుండి మార్చ్ నెల 1 వరకు ఆర్థిక అక్షరాస్యత పై వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపా రు. ఈ సందర్భంగా ఆర్.బి.ఐ రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలను స్పందన అనంతరం ఆవిష్కరించారు. ఎల్.డి.ఎం శ్రీనివాస రావు మాట్లాడు తూ ఈ ఆర్థిక అక్షరాస్యత అవగాహనా కార్యక్రమాలు 2016 నుండి జరుగుతు న్నాయని, ఈ ఏడాది మేక్ ఎ రైట్ స్టార్ట్, బికం ఫైనాన్సియల్లి స్మార్ట్ అనే నినాదం తో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్ధులకు పలు రకాల పోటీలను నిర్వహించి, నగదు బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సహాయ కలెక్టర్ త్రివినాగ్, ఆర్.డి.ఓ సూర్య కళ, డిప్యూటీ కలెక్టర్లు సుమ బాల, మురళీ కృష్ణ, ఎ ఎల్ డి ఎం ప్రత్యూష , పశు సంవర్ధక శాఖ జే.డి విశ్వేశ్వర రావు, మెప్మా పి డి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన



**వి మాడుగుల, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** సోమవారం మాడుగుల సంతలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుర్ర కథ కళాకారుడు ఎంఎం.దాస్‌చే పద్యాలు, పాటల ద్వారా ఓటు హక్కు పై అవగా హన కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకో వాలని, అలాగే ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటును ఉపయోగించుకోవాలని గిరిజ నులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ వి.పూర్ణయ్య, ఆర్ఐ యడ్ల వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మెడికోవర్ ఆసుపత్రిలోఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో గుండె శస్త్ర చికిత్సలు

**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రమైన విజయనగరంలో ఉన్న తిరుమల మెడికవర్ ఆసుపత్రి లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చిన్నపిల్లలకు గుండె శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించామని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. తిరుమల ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఆసుపత్రిలో పెద్దవారికి మాత్రమే గుండె శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం పదేళ్ల లోపు చిన్న పిల్లలకు కూడా ఆధునిక పరిజ్ఞానంతో కుట్టు, కోత లేకుండా గుండె శస్త్ర చికిత్సలను నిర్వహించమని తెలిపారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ రాజు ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలోని మెంటాడ మండలానికి చెందిన సబ్బిశెట్టి శ్రావణి, గరివిడి మండలానికి చెందిన దాక్షాయిని అనే ఇద్దరు బాలికలకు ఆధునిక డివైస్ క్లోజర్ ప్రొసీజర్ ద్వారా విజయవంతంగా గుండె శస్త్ర చికిత్సలను నిర్వహించడం జరిగిందన్నారు. పదేళ్ల లోపు వయసు కలిగిన వీరు శస్త్ర చికిత్స జరిగిన కేవలం రెండు రోజుల్లో కోలుకొని నడవడం జరిగిందన్నారు. సాధారణంగా హార్ట్ సర్జరీ జరిగిన పిమ్మట సంవత్సరం వరకు ఎవరు కోరుకోలేరని, ఇప్పుడు కొత్త విధానం ద్వారా కేవలం రెండు రోజుల్లో మనిషి కోలుకొని నడవడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆరోగ్యశ్రీలో కూడా చిన్న



పిల్లల గుండె శస్త్ర చికిత్సల వైద్య సౌకర్యం ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ రాజు, డాక్టర్ మహేశ్వర రావు, ఆసుపత్రి సెంటర్ హెడ్ పద్మ కుమార్, డాక్టర్ పి.ఎస్.వి.రామారావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ శరత్ కుమార్ పాత్రో, డాక్టర్ బి.రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన కుటుంబాలను మోసం చేసిన తాసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

## జగనన్నకు చెబుదాములో సాలూరు మండల గిరిజనులు వినతి

**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** సాలూరు మండలం ఆదివాసి గిరిజనులు గత ఐదు రోజులుగా చేపట్టిన నిరాహారదీక్షతోపాటు సోమవారం రాత్రి చేపట్టనున్న జాగరణ కార్యక్రమాన్ని అధికారులు చిత్తశుద్ధితో పట్టించుకుని సమస్య కారణమైన సాలూరు మండల పాత తాసిల్దారు వీఆర్వోలను చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి ఆయా గ్రామ గిరిజనులు వచ్చి వినతి పత్రాన్ని అందజేశారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నాయకులు జి వెంకటరమణ కొల్లి సాంబమూర్తి కే రామస్వామి వి ఇంద్రల ఆధ్వర్యంలో వీరంతా ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ర్యాలీగా ఒక కార్యాలయానికి వచ్చి వినతి పత్రాన్ని సమర్పించారు స్పందించిన ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సమస్యను పరిశీలించి తగు చర్యలను తీసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని జెసి శ్రీ విష్ణు చరణ్ ఇంచార్జ్ డిఆర్ఓ జి కేశవ నాయుడు ఆర్డీవో కే హేమలతలతో కలిసి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని చేపట్టారు. నోంద్రుకోన గ్రామపంచాయతీ కార్యాలయానికి కనీసం తలుపులు కిటికీలు గొచ్చులు కూడా లేవని శిథిలవస్తులో ఉందని పునర్నిర్మించి గ్రామసభలైనా సాఫీగా చేసుకునే విధంగా ప్రభుత్వం నిధులు కేటాయించి చర్యలు చేపట్టాలని ఆ గ్రామ సర్పంచ్ పి ముసురు వినతించారు.



జిఎం వలస మండలం పెద్ద తుంబలి గ్రామస్తులు గ్రామానికి చెందిన శ్రీ శ్రీ రాముల ఆలయ భూములను అన్యాక్రాంతం అవుతున్నాయని కబ్జా బారిన పోతున్నాయని అధికారులు దృష్టి సారించి సంబంధిత భూములకు టైటిల్ డీడ్ అడంగల్ వన్ బి,అందించాలని కోరారు. ప్రాణం పి హెచ్ సి పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ లకు గత 11 నెలలుగా జీతాలు లేవని ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తక్షణమే జీతాలు అందించాలని చిరుద్యోగులు వినిపించారు. గ్రీవెన్స్కు 140 అర్జీలు రాగా అన్నింటిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖలకు సత్వర పరిష్కారం నిమిత్తం ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై చట్టపరమైన విచారణ

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** ఫిర్యాదిదారుల నుండి రాతపూర్వకం గా వచ్చిన కంప్లైంట్ లను చట్టపరంగా విచారణ జరిపి న్యాయం సత్వరమే జరిగే లా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు. సోమవారం స్పందనలో భాగంగా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఉద్యోగం ఇస్తామని మోసం చేసే కేసులు ఇతరత్రా అంశాలపై ఫిర్యాదులు 6 రాగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారు లతో ఫోన్లో మాట్లాడి వచ్చిన ఫిర్యాదులపై సత్వర న్యాయపరమైన విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన ఎడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్, స్పెషల్ బ్రాంచ్ సిఐ సిహెచ్ లక్ష్మణరావు, డి సి ఆర్ బి సి ఐ సిహెచ్ వాసు నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

# 29 లోగా లైఫ్ సర్టిఫికెట్‌లను అందజేయాలి

**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** పింఛనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్ లను ఈ నెల 29వ తేదీ లోగా సమర్పించాలని జిల్లా ఖజానా అధికారి ఏ మన్మథ రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంకా కొంత మంది పింఛనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్ లను సమర్పించ లేదని ఆయన పేర్కొన్నా రు. లైఫ్ సర్టిఫికేట్ లను సమర్పించని పింఛనర్లు అందరూ 29వ తేదీ లోగా ఆన్ లైన్ లో సమర్పించాలని ఆయన సూచించారు. అన్ని ఖజానా కార్యాలయాల్లో హె ల్ప్ డె స్క్ ఏర్పాటు సేవలు అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. కదల లేని స్థితి లో ఉన్న వారి వివరాలు ఖజానా కార్యాలయాల్లో తెలియజేయాలని, వారి లైఫ్ సర్టిఫికేట్‌లు ఆన్ లైన్ చేయుటకు ఖజానా అధికారులు సహకరిస్తారని ఆయన అన్నారు. సకాలంలో లైఫ్ సర్టిఫికేట్ అందజేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# వైసిపి నాయకులు ప్రభుత్వ స్థలాలు కూడా వదలరా

**రామభద్రపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** అధికార పార్టీ వైసీపీ నాయకులు ప్రభుత్వ స్థలాలను కూడా విడిచి పెట్టరా అని విజయనగరం పార్లమెంటరీ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మడక తిరుపతి నాయుడు ప్రశ్నించారు మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బూసాయవలస గ్రామంలో చెరువు గర్భాలు ప్రభుత్వ పాఠశాల స్థలాలను కూడా కబ్జా చేస్తారని తెలిపారు అధికార పార్టీ ఎమ్మెల్యే పేరు చెప్పుకొని కొంతమంది నాయకులు వీఆర్వో ద్వారా తప్పుడు పత్రాలు సృష్టించుకుని కబ్జాలు చేస్తారని అన్నారు దీనిపై ఇప్పటికే తహశీల్దార్ ఆకుల సులోచరానీ కీఫిర్యాదు చేశామని అయినప్పటికీ ఈ అక్రమణులు యదేచి గా కొనసాగడం ఎంతవరకు సమాజమని అన్నారు పాఠశాలకు కేటాయించి న ఆట స్థలాన్ని కూడా వైసిపి నాయకులు వదలకపోవడం సిగ్గుచేటని అన్నారు దీనిపై జిల్లా అధికారులు తగు చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో మడక పాపారావు కూడా పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలివి

## గజపతినగరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్, పార్టీ బీసీ సాధికారత జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు

**బాడంగి, ఫిబ్రవరి, 26, మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికలు రెండు పార్టీల మధ్యనో రాజకీయ పార్టీల నాయకుల మధ్యనో కాదనిరాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించబోయే ఎన్నికలని గజపతినగరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం పార్టీ బీసీ సాధికారత జిల్లా పార్లమెంటరీ కన్వీనర్ కొల్లి అప్పలనాయుడుతో కలిసి దత్తిరేజేరు మండలంలో 13 గ్రామాల తెదేపా నాయకులతో సమావేశమయ్యారు అని పాడింది సూర్య ప్రతినిధికి కొల్లి అప్పలనాయుడు తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో యువ ఓటర్లందరూ ప్రగతి, యువత భవిష్యత్తు కోసం ఆలోచించి ఓటేయాలని వారు కోరారు. ఓటు హక్కుతో దేశ, రాష్ట్ర భవిష్యత్తునే కాకుండా మన భవిష్యత్తు కూడా ఏవిధంగా ఉండాలో నిర్ణయించుకునే సువర్ణ అవకాశం ఐదేళ్లకు ఒకసారి మాత్రమే వస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయా పార్టీలను ముందుండి నడిపించే స్థాయికి యువత ఎదగాలని ఆకాంక్షించారు. యువతతోనే దేశానికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. 2019 ఎన్నికలకు ముందు జగన్ అమలు చేయలేని హామీలిచ్చి యువతతో ఓట్లు వేయించుకొని మోసం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా తమ భవిష్యత్తు కావాలంటే తెదేపా-జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, జగన్ పోవాలని యువత మొత్తం కోరుకుం



టున్నారని వారు అన్నారు. మా భవిష్యత్తు మారాలనే ఆలోచనలో యువత ఉందన్నారు. అందుకే తెదేపా, జనసేన ఎక్కడ సభలు పెట్టినా యువత ముందు ఉంటున్నారని వెల్లడించారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్‌కు యువత బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. భవిష్యత్తులో తమకు ఎవరు ఉన్నత భవిష్యత్తు కల్పిస్తారు, ఉద్యోగ భద్రత ఎవరు కల్పిస్తారనే దానిపైనే రాష్ట్ర యువత మొత్తం ఆలోచన చేస్తోందన్నారు. తొలిసారి ఓటు వేయబోతున్న యువత నిర్ణయం చాలా కీలకం కాబోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-జనసేన కూటమి విజయం తథ్యమని, గజపతినగరంతోపాటు విజయనగరం జిల్లాలో అన్ని స్థానాల్లో సత్తా చాటుతామన్నారు అని ఆ సమావేశంలో వారు మాట్లాడినట్లు సూర్య ప్రతినిధికి తెలిపారు.

## టిడిపి మీడియా కోఆర్డినేటర్‌గా శంకర్



**పార్వతీపురం, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ పార్వతిపురం నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ గా శంకరరావును నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు రాగా నియోజకవర్గ పార్టీ అభ్యర్థి బోనెల విజయచంద్ర ఆమెరకు మీడియా కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పరిస్థితులు అభివృద్ధికి కార్యక్రమాలు సోషల్ మీడియాలో తో పాటు ఊహ ఐటిడిపి విభాగంలోనూ నియోజ కవర్గం పై స్థాయిలో కూడా మీడియా సమన్వయ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు చక్కదిద్దుకుం టూ సకాలంలో సమాచార సేకరణ చేపడుతూ పార్టీ విస్తృత అభివృద్ధికి చిత్తశుద్ధితో ముందుకు పోవాలని కార్యక్రమాలు జనాబాహులు అయ్యే విధంగా స్పందిం చాలని తెలిపారు. తనకు మీడియా కోఆర్డినేటర్ గా బాధ్యతలు అప్పగించిన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి మరింత ముఖ్యంగా పార్టీ అభ్యర్థి బోనుల విజయచంద్రకు కృతజ్ఞతలు తెలుపుతూ చిత్తశుద్ధితో ముందుకు పోయి పార్టీ కార్యక్రమాల విస్తృత ప్రచారానికి తనవంతు కృషి చేస్తానని నమ్మే పలికారు.

## లోచేర్లలో పారిశుధ్య నివారణకు చర్యలు



**తెర్లాం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లోచర్ల గ్రామ పంచాయితీ లో ముమ్మరంగా పారిశుధ్య నివారణకు చర్యలు చేపట్టారు. సర్పంచ్ ప్రతినిధి జి మునిస్వామి అధ్వర్యంలో పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస దగ్గరుండి కాలువల్లో పూడికలు పేరుకుపోవడంతో వాటిని తొలగించి డంపింగ్ యార్డుకు తరలించి ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా కాలువల్లో చెత్తా చెదారం కొంతమంది పిల్లలు వేయడం వల్ల పేరుకు పోవడం వలన దోమలు స్వైర విహారం చేస్తున్నాయ నీ తెలిసి ముందస్తు చర్యలలో భాగంగా దోమల నివారణకు దోమల మందు పిచికారి చేయించి కాలువలు పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నారు. కాలువల్లో వెలికి తీసిన పూడికలు చెత్త సంపంద కేంద్రానికి తరలించి కాలువల పరిశుభ్రతకు చర్యలు తీసుకున్నారు.

## బాల్యవివాహాల వల్ల కలిగే

# అనర్థాలపై అవగాహన



**గొలుగొండ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** మండలంలోని సోమవారం ఏఎల్ పురం వారపు సంతలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ సత్యశ్రీ ఆధ్వర్యంలో బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై కళాజాత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాజాత బృందం బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, జిల్లా ఎస్సీ సెల్ మహిళా అధ్యక్షురాలు లోచల సుజాత, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## 124 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ



**వంగర, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని 124 మందికి లబ్ధిదారులకు జగనన్న ఇల్లపట్టాలను పంపిణీ చేశారు. సోమవారం నాడు మండల పరిషత్ సమావేశ మందిరంలో వీటిని ఎంపీపీ ఉత్తరవల్లి సురేష్ ముఖర్జీ,జెడ్పీటీసీ ప్రతినిధి కరణం. సుదర్శనరావు, జాయింట్ కలెక్టర్ మరియు తహశీల్దార్‌సు దాకర రావు, ఎంపీడీవో బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయుడు మరిశర్ల గంగారావు తదితరలు చేతుల మీదుగా ఇల్ల పట్టాలనులబ్ధిదారులకు పంపిణీ చేశారు. వంగరలో 49 మందికి,సంగాం 48,ఓనె అగ్రహారంలో 8,వివిఆర్ పేట లో 16 మందికి ఇల్లస్థల పట్టాలను అందజేశారు.అంతేకాకుండా జగన్నాథవలస గ్రామం నకు చెందిన ముగ్గురికికిలిపి ఈ ఐదు గ్రామాల్లో గల 124మంది మహిళలకు వీటిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేష్ ముఖర్జీ, జడ్పిటీసీ ప్రతినిధి కే.సుదర్శనరావు, తహ శీల్దార్ సుదర్శన రావు,ఎంపీడీవో బాలసుబ్రహ్మణ్యం, డిప్యూటీ తాసిల్దార్ బీ.సుందరరావు ఎం ఆర్ ఐ మురళి, వంగర సర్పంచ్ కనగళ భారతి, జిల్లా మహిళా మండలి ఉపాధ్యక్షురాలు,మండల మహిళా సమైఖ్య అధ్యక్షులు, కె.భగవతి,టీచర్ మరిశర్ల గంగారావు, వంగర, సంగాం,వీవీ అర్ పేట, ఓనె అగ్రహారం,జగన్నాథ వలస గ్రామాలకు చెందిన ఇల్ల పట్టా లబ్దిదారులు, తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది, ఆయా గ్రామాల వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో విద్యార్థులు స్థిరపడేందుకు

# పునాది రాయి విశ్వశాంతి



**పోలాకి, ఫిబ్రవరి, 26, మేజర్‌న్యూస్:** సైన్స్ లో విద్యార్థులు ఇప్పటినుంచి స్థిరపడేందుకు కృషి ఎంతో అవసరమని భవిష్యత్తులో పారిశ్రామిక వేత్తలు గా శాస్త్రవేత్తలుగా ఎదుగుదలకు చిన్నతనంలోనే పునాది అని డిప్యూటీ డీఈవో ఆర్ విజయ్ కుమారి, సైన్స్ ఆఫీసర్ ఎం కుమారస్వామి అన్నారు. సోమవారం పోలాకి విశ్వశాంతి హై స్కూల్ డైరెక్టర్ మెట్ట జనార్దన్ రావు ఏర్పాటు చేసిన సైన్స్ డే కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఉన్న అంతర్గత శక్తులను బయటికి తీసేందుకు ఉపయోగపడే ప్రాజెక్టులను విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ టీచర్లు విద్యార్థులకు భవిష్యత్తు ప్రణాళికల దృష్ట్యా మంచి శాస్త్రవేత్తలు గాను ఇంజనీర్లు గాను తీర్చిదిద్దుతున్నారని అన్నారు. ఇప్పటికే మన జిల్లాలో సైన్స్ లో సెవెంత్ క్లాసులో నెంబర్ వన్ అవార్డు వచ్చిందని గుర్తు చేశారు. అలాగే టెన్త్ క్లాస్ స్టేట్ ఫస్ట్ అవార్డులు వచ్చాయని టాప్ టెన్ లో విద్యార్థులు ఉన్నారని చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ శ్రీనివాస్ నాయక్ టి లింగరాజు ప్రగతి హై స్కూల్లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కేడిపేటలో బిజెపి పోరు యాత్ర



**గొలుగొండ, ఫిబ్రవరి 27, మేజర్‌న్యూస్:** సోమవారం గొలుగొండ మండలం కేడిపేటలో బిజెపి పోరు యాత్ర కార్యక్రమం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు పరమేశ్వరరావు మాట్లాడుతూ పేదల ఆర్థికాభివృద్ధికి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మోదీ రాష్ట్రంలోని పేదల కోసం అనేక పథకాలు అందిస్తుంటే వైసీపీ ప్రభుత్వం తామే ఇస్తున్నట్లు డబ్బా కొడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు వర్మ, కొండబాబు, నర్సీపట్నం కన్వీనర్ తమరాన ఎర్రినాయుడు, వెలగా జగన్నాథం, ప్రజా పోరు యాత్ర కన్వీనర్ గవిరెడ్డి త్రినాధ్, పల్లా రమణా యాదవ్, మండల అధ్యక్షుడు చందక గౌరీనాయుడు, రాష్ట్ర యువమోర్చా నాయకులు అడిగర్ల సతీష్, అల్లూరి జిల్లా నాయకులు అరిమెల రాజు, రీమలచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

## కన్నం పాలెంలో శ్రీకృష్ణ ఆలయం ప్రారంభం



**చోడవరం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని కన్నం పాలెం గ్రామంలో శ్రీకృష్ణ ఆలయాన్ని సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్పు, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ పాల్గొని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బైన ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు (డివిఆర్), మూడే డ్ల శంకర్రావు శంకర్రావు, ఓరుగంటి నెహ్రూ, స్థానిక వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, ప్రజలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మధ్య నిషేధంపై మాట తప్పిన జగన్‌కి ఓటు అడిగే హక్కు లేదు

## : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఫిబ్రవరి, 26, మేజర్‌న్యూస్:** మద్యనిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న హామీపై జగన్ మాట తప్పి మడమతిప్పాడు అని మాట తప్పిన జగన్ కి ఓట్లు అడిగే హక్కులేదని వరపుకోట నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు మంగళ వారం లక్కవరపుకోట మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ " మద్యం రేట్లను 3 రేట్లు పెంచాడు ఈ జగన్ రెడ్డి.57 నెలలు పాలనలో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటి ద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయన్ని తాడేపల్లి ప్యాలెస్ కు జగన్ సుకెళ్లాడు.అని నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారు అని అందులో 30వేలమంది ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి అని అంతే కాకుండా నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారు అని దీనంతటికి జగన్ అతని ప్రభుత్వమే భాధ్యత వహించాలి అన్నారుడ వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో నాలుగు లక్షల బెల్ట్ షాపులు, మొబైల్ షాప్ లో పెట్టించి ప్రజల రక్తం మాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నారు. మద్యం షాపులో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించడం లేదు? అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారు దీనికి సమాధానం చెప్పాలన్నారు. ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగతా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయలు కొట్టేశారు అన్నారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుంది అని మద్యం మహమ్మారి విజృంభించాడనికి వీరే బాధ్యులు. అన్నారు ఈ నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు నిలబడాలి అంటే జగన్ పోవాలి...చంద్రన్నే రావాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎల్.కోట మండల పార్టీ అధ్యక్షులు చొక్కాకుల మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి కరెడ్ల ఈశ్వరరావు, వేపాడ మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, మాజీ వైస్ సర్పంచ్ గుంటుపల్లి దేవుడి నాయుడు, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి విరోతు శివాజీ, కొంపల్లి డెక్క దేముడు నాయుడు, నిరుజోగి అమ్మ తల్లినాయుడు, కొట్టాన కృష్ణ, దాసులపాలెం అప్పలరాజు, మాజీ ఎంపిటిసి కొట్యాడ రాముడు, నర్సంపేట ఎర్నాయుడు, జాగరపు ఆదినారాయణ, సూర్యనారాయణ మాస్టర్, జమ్మాదేవిపేట గేదల రాంబాబు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సరికాదు

## వైసీపీ నాయకులు లిల్లీ పుష్పనాథం

**పాలకొండ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** రెండు సార్లు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా ఉన్న కళావతి నీతి వంతమైన పాలన అందిస్తున్నారని, అటువంటి వ్యక్తి పై కొంత మంది బురద చల్లుతున్నారు అని వైఎస్సార్ సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎద్దు లిల్లీ పుష్పనాథం అన్నారు. ఆదివారం స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ పదేళ్లుగా ఎమ్మెల్యే ఎన్నో అభివృద్ధి పనులు చేశారని, వాటిని గుర్తుంచుకోవాలి అన్నారు. పట్టణంలో సుమారు 60 కోట్ల రూపాయల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశారన్నారు... గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించిన ఘనత కూడా ఆమెదే అన్నారు... గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా 3 కోట్ల రూపాయల నిధులు ను ప్రభుత్వం నుంచి తీసుకుని వచ్చారన్నారు... డంపింగ్ యార్డ్ ఏర్పాటు విషయం లో కూడా అనేక ప్రయత్నాలు చేస్తున్నారు అని టీడీ పారాపురం దగ్గరకు డంపింగ్ యార్డ్ మార్చుటకు ఆమె చేసిన ప్రయత్నాలు తెలుసుకోవాలి అన్నారు... కొంత మంది వ్యక్తులు ఇష్టానుసారంగా ఆరోపణలు చేసి బురద చల్లడం సరి కాదని అన్నారు... ప్రజా సంక్షేమం తో పాటు ఉద్యోగులకు కూడా ఎమ్మెల్యే అండగా నిలుస్తున్నారు అని అన్నారు.

# కలిసి పనిచేసుకొని పార్టీని గెలిపిద్దాం: బొత్స



**చీపురుపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** పార్టీలో అందరిని కలుపుకొని వైసీపీ గెలుపు కోసం కృషి చేయాలని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లిలో సోమవారం టీడీపీ నుంచి మాజీ జెడ్పీటీసీ మీసాల వరహాలనాయుడు, ఆయన సతీమణి చీపురుపల్లి మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ మీసాల సరోజినీ, డాక్టర్ విజయ సారధి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానం పలికారు. అందరికీ మంచి జరిగింది అని అనుకుంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని మంత్రి బొత్ససత్యనారాయణ పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా పరిష త్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ, ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దన్ యువ నాయకులు బొత్స సందీప్, బెల్లాన వంశి క్రిష్ణ, మండల నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీను, వైసీపీ నాయకులు పతివాడ రాజారావు, కరిమజ్జి శ్రీను, సర్పంచ్ మంగ ళగిరి సుధారాణి, ,మండల ఎంపిటిసిలు , సర్పంచ్ లు, అద్దూరి కృష్ణ, సతివాడ ఆదికృష్ణ, గవిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 1న పాలకొండలో జాబ్ మేళా



**పాలకొండ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** పాలకొండలో జాబ్ మేళాను మార్చి 1వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఇన్ ఛార్జ జాయింట్ కలెక్టర్ మరియు పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్ ను విడుదల చేసారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ అద్వర్యంలో ఉపాధి కల్పనలో భాగంగా పాలకొండ శ్రీ సత్య సాయి డిగ్రీ కాలేజీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో 13 కంపెనీ ప్రతినిధులు,హాజరవుతారన్నారని, ఈ అవకాశాన్ని నిరోద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పదవ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్, ఎంబీఏ చదివిన అభ్యర్థులు అర్హులని అన్నారు. అభ్యర్థులు తమ వివరాలు skilluniverse.apssdc.in వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని ఇన్ ఛార్జి జాయింట్ కలెక్టరు తెలిపారు. వివరాలకు 6301275511, 70320 60773, 79937 95796 నంబర్లును సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవ నాయుడు, రెవిన్యూ డివిజనల్ అధికారి కె హేమలత, జిల్లా పరిశ్రమల అధికారి ఎం వి కరుణాకర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ జె ఎల్ ఎన్ మూర్తి, నైపుణ్య అభివృద్ధి అధికారి యూ. సాయి కుమార్, నైపుణ్య అభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** నేడు అనగా 27వ తేదీ మంగళవారం సాయంత్రం 04.00 గంటల నుండి 05.00 గంటల వరకు డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ కె. రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ. శృంగవరపుకోట డిపో పరిసర ప్రయానికులు ఈ అవకాశాన్ని వినియోగించుకావాలని ఆయన కోరారు.సంప్రదించ వలసిన నెంబర్లు. డిపో మేనేజర్. 9959225619. సూపరింటెండెంట్.

# రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**చీపురుపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** భారతదేశంలో 554 రైల్వే స్టేషన్ ల అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చీపురుపల్లిలో రూ.21 కోట్లతో పునం భివృద్ధికి జరుగు పనులకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ ద్వారా శంకుస్థాపన సోమవారం నిర్వహించారు. అంతకు ముందు ముందుగా జరిగిన పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతికకార్యక్రమాల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్యకుడు ఎన్ ఈశ్వరరావు, ఎస్ వి ఎల్ ఎన్ రాజు, శంకర్ లాల్ శర్మ, మండల బీజేపీ నాయకులు ఇప్పిలి నీలకంఠం, వైఎస్సార్సీపీ నాయకుడు బెల్లాన వంశీ పట్టణ ఎంపీటీసి లు, వార్డు మెంబర్లు, రైల్వే అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైజాగ్ ఫిలింగ్ క్లబ్ అధ్యక్షునిగా కాయల వెంకటరెడ్డి



**విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** విశాఖలోని వైజాగ్ ఫిలింమ్ నగర్ కల్చరల్ సెంటర్‌కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో అధ్యక్షునిగా ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా సిహెచ్ శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షునిగా ఆర్వి చంద్రమౌళి ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా ఎంఎస్ఎన్ రాజు, కోశాధికారిగా ఎస్ఆర్ గోపీనాథ్ ఎన్నికయ్యారు. ప్రముఖ స్టార్ మేకర్ ఎస్ సత్యానందం సభ్యునిగా ఎన్నికయ్యారు. కొలువుదీరిన కొత్త ఆఫీస్ బేరర్లు రెండేళ్ళ పాటు కొనసాగుతారని కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటరెడ్డి మాట్లాడుతూ విశాఖపట్నంను ఫలింమ్ మేకింగ్, స్టూడియోల హబ్‌గా మార్చేందుకు కమిటీ కృషి చేస్తుందన్నారు.

# జగనన్నకు చెపుదాంకు 175 వినతులు



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని డి.ఆర్.ఓ అనిత ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత , సహాయ కలెక్టర్ త్రివినాగ్ , కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల, మురళీ కృష్ణ, ఆర్.డి.ఓ సూర్య కళ తో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 175 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 129 , డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 04 , గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 15 , జిల్లా పంచాయతీ శాఖ కు 12 , గృహనిర్మాణ శాఖకు 07, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 03, ఏ.పి.విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 01 వినతులు, మున్సిపల్ శాఖకు 04 చొప్పున వినతులు అందాయి.

# టిడిపిలోకి 300 మంది గిరిజనులు చేరిక

**పాచిపెంట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** పాచిపెంట మండలంలో గిరి శిఖర గ్రామాల అయినటువంటి తుమరా విల్లి, మిలియా కంచూరు పంచాయతీలు సంబంధించిన 300 మంది గిరిజనులు ఆయా గ్రామాల నాయకులు సమక్షంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పిన్నింటి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో 300 మంది గిరిజనులకు సాలూరు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మడి సంధ్యారాణి పార్టీ కండువాలు వేసి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. తుమరావిల్లి, మిలియా కంచూరు గిరిజన పంచాయితీలలో సోమవారం బాబు ష్యూరిటి - భవిష్యత్తుకు గ్యారంటీ అను కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గుమ్మడి సంధ్యారాణిని ప్రకటించడంతో మండలంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. గుమ్మడి సంధ్యారాణి గిరిజన మహిళలు పోలవరం కురిపించి కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యురాలు, నియోజకవర్గ ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ రానున్న రోజుల్లో టీడీపీ గెలిచిన వెంటనే నిత్యావసరాల వస్తువులు అందరికీ అందుబాటు ధరలలో వుంటాయని, లబ్ధిదారులు అందరికీ అన్ని పథకాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రజల్లోకి... భవిష్యత్తుకు గ్యారెంటీ...మహాశక్తి... పథకాలు: మహాశక్తి ఆడబిడ్డ నిధి:- 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500 - ఏడాదికి రూ.18 వేలు, 5 ఏళ్లకు రూ.90 వేలు, తల్లికి వందనం:- ప్రతి తల్లికి ఏడాదికి రూ.15 వేలు, దీపం పథకం:- ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఉచిత ప్రయాణం:- మహిళలకు ఉచిత ప్రయాణం,



యువగళం: 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, యువగళం నిధి కింద నెలకు రూ.3000, అన్నదాత: అన్నదాతకు ఏడాదికి రూ. 20 వేలు, రాష్ట్రంలో ఇంటింటికి మంచినీరు, బిసిలకు రక్షణ చట్టం, పూర్ టు రిచ్:- పేదలను సంపన్నులు చేస్తాం- ఆదాయం రెట్టింపు చేస్తాం..అని వివరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముఖి సూర్యనారాయణ, కొత్తల పోలి నాయుడు, దండి మోహన్ రావు, జనసేన పార్టీ నాయకులు గొర్లే జగదీశ్వరరావు మరియు గిరిజనులు, మహిళలు పాల్గొన్నారు.

# గిరిజన యువ న్యాయవాది గుండెపోటుతో మృతి



**అరకులోయ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** గిరిజన యువ న్యాయవాది బూర్జ.ప్రేమచంద్ సోమవారం అకాల మరణం పొందారు. నివాస గృహానికి కొంత దూరంలో వ్యాయమం చేస్తూ హఠాత్తుగా మరణించారు. ఆరోగ్య పరిస్థితులు మెరుగ్గా లేక కొంతకాలము నుంచి అనారోగ్యంతో బాధపడుతూ వైద్య సేవలు పొందుతూ ఇప్పుడిప్పుడే కోరుకుంటున్న గిరిజన యువ న్యాయవాది సామర్ధ్యానికి మించి వ్యాయమం చేయడంతో గుండెపోటు వచ్చి మరణించి ఉంటాడని భావిస్తున్నట్టు మృతుడు తండ్రి బూర్జ.సింహాచలం చెబుతున్నారు. చేతికి అంది వచ్చిన కుమారుడు ఊహించని రీతిలో లోకాన్ని విడిచి వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. గిరిజన యువ న్యాయవాది మృతి చెందడం పట్ల బంధువులు, స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. న్యాయవాది మరణాన్ని ఓ పక్క తల్లిదండ్రులు అక్కచెల్లెళ్ళు, మరోవంక బంధు వర్గం, మిత్రబృందం జీర్ణించుకోలేకపోతోంది. న్యాయవా ది మరణంతో అరకులోయ పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి. స్థానిక వైద్య విధాన పరిషత్ ఏరియా ఆసుపత్రి కింది భాగంలో కాయ కష్టం చేసి నిర్మించుకున్న నివాస గృహంలో మృతుడు కుటుంబ సభ్యులతో జీవించేవాడు. ఈ యువ న్యాయవాది గిరిజన ప్రాంతంలోని కోర్టులలో ప్రాక్టీస్ చేసేవారని తెలిసింది. న్యాయవాది వృత్తిలో ఉన్న తండ్రి బూర్జ. సింహాచలం తన కుమారులు, కుమార్తెలను న్యాయవాదులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పముతో ఉన్నత చదువులు చదివించారు. తండ్రి కోరిక ప్రకారం బిఎల్ చదివి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో యువ న్యాయవాది బూర్జ. ప్రేమ్ చంద్ హఠాత్తుగా మరణించడం అందరినీ బాధిస్తుంది. గిరిజన యువ న్యాయవాది అంత్యక్రియలు ఈ నెల 27వ తేదీ మంగళవారం అరకులోయలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంత్యక్రియల కార్యక్రమం ఏరియా ఆసుపత్రికి సమీపంలో ఉన్న బరియల గ్రౌండ్ వద్ద జరిపించనున్నట్టు మృతుడి బంధు వర్గం తెలిపాయి. తెలుగుదేశం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సివేరి. దొన్నుదొర, పెట్టెలి. దాసుబాబు, రేగం.మత్స్యలింగం, శెట్టి. రోషిణి, పెదలబుడు ఎంపీటీసీలు ఎల్బీ. భీమరాజు, దురియా.ఆనంద్ కుమార్, ప్రభుత్వ ఉద్యోగులు, పాత్రికేయులు, గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# పాలకొండ సీటు జనసేనకేనా..?

**పాలకొండ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థుల సీటు తొలి జాబితా ముహూర్తాం చూసి.. మరి రెండు పార్టీల అధినేతలు పేర్లు ప్రకటించరు. ఇందులో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా లిస్టులో పాలకొండ అభ్యర్థి పేరు ప్రకటించలేదు. దీంతో రాజకీయ వర్గాల్లో సర్వత్ర ఉత్కంఠ రేపుతోంది. పాలకొండ విషయానికి వచ్చేసరికి తెదేపా ఆశావాహులు లిస్టు పది వరకు ఉంది. పాలకొండ తెదేపా ఇన్‌చార్జ్‌ను మార్చాలంటూ వినిపిస్తూ.. వస్తున్న వ్యతిరేకవర్గంతోపాటు,మరికొంత మంది ప్రయత్నాలు చాపకిందనీరులా సాగిస్తూ వస్తున్నారు. పొత్తు ధర్మంలో భాగంగా పాలకొండ తెదేపా, జనసేన ఉమ్మడి అభ్యర్థి ప్రకటనలో జనసేనకు సీటు కేటాయిస్తారన్న వార్తలు ప్రస్తుతం షికార్లు చేస్తున్నారు. దీంతో ఆశావహులు పరిస్థితి క్షణంక్షణం ఉత్కంఠంగా పరిణామాలు మారిపోతున్నాయి. దీంతో తెదేపా టిక్కెట్ ఆశిస్తున్న నిమ్మక జయకృష్ణ, పడాల భూదేవీ, హిమరిక ప్రసాదరావు, గెదేల రవి, సవర మాలయ్య, తోట ముఖలింగం రాజకీయ భవిష్యత్ ఏమిటని సర్వత్ర చర్చ సాగుతుంది. ఇంత వరకు నియోజకవర్గంలో కలియతిరుగుతూ.. పార్టీ గెలుపునకు కష్టపడిన వీరందరూ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదు. తెలుగు దేశం పార్టీలో గ్రూపులు బహిరంగంగా ఉన్నప్పటికీ సీటు ఎవరికి అన్నదానిపై గట్టిగా ప్రయత్నాలు సాగిస్తూ ఉండేవారు.ఏకంగా పొత్తు ధర్మంలో భాగంగా సీటు పోతుందన్న వార్తలు వినిపిస్తుండటంతో తెదేపా ఆశావాహులంతా ఆశ్చర్యానికి లోనవుతున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో ఈ సారి పాలకొండ నియోజకవర్గంలో తెదేపా జెండా ఎగురుతుందని భావిస్తున్న తెదేపా నేతలకు, కేడర్‌తో ఈ వార్తలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. **ఇంటి పోరు.. సీటుకు ఎసరు..**ప్రస్తుతం పాలకొండ నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీలో ఇంటిపోరు సీటుకు ఎసరు పెట్టినట్లు తెలుస్తోంది. అయితే నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ అభ్యర్థిత్వం కోసం పలువురు పోటీ పడుతుండటంతో అధిష్టానం వర్గపోరును తట్టుకోలేక జనసేనకు ఈ సీటును కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. 2019 సార్వత్రిక ఎన్నికల ముందు తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణపై వ్యతిరేకవర్గం గట్టిగా ఆయన నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ వస్తుంది. ఈ విషయంలో తెదేపా అధిష్టానానికి స్పష్టంగా తెలిసిన విషయమే. ఈ నేపధ్యంలోనే పొత్తులో భాగంగా జనసేనకు ఈ సీటును కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే పాలకొండ నియోజకవర్గంలో జనసేన పార్టీకి క్షేత్రస్థాయిలో నాయకత్వం లేదు. వీరికి తెలుగు దేశంపార్టీ సీనియర్ నాయకులు మద్దతు తెలుపుతారో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. క్షేత్ర స్థాయిలో కేడర్ లేకపోయినప్పటికీ జనసేనలో గ్రూపులకు కొదవ లేదు. మరి కొద్ది రోజులో.. కొద్ది గంటలో అగితే... ఉమ్మడి అభ్యర్థి ఎవరన్నది తెలిసిపోతుంది..!?

# వైభవంగా శ్రీ మారిడిమాంబ తీర్థం



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండలం లోని రంగరాయపురం గ్రామము లో గల గ్రామ దేవత శ్రీ మరిడి మాంబ తీర్థం సోమవారం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్థులు పసుపు కుంకుమలు సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు తొలిరోజు పూజలలో గ్రామ పెద్దలు ఆలయ ధర్మకర్త మాజీ జడ్పీటీసీ అయిన కరెడ్ల ఈశ్వర రావు దంపతులుపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామస్థులు అమ్మవారి ఘటాలను ఘనంగా ఊరేగించారు సోమవారం మంగళ వారం రెండు రోజులు జరిగే ఈ తీర్థం సందర్భంగా మొదటి రోజు గుర్రపు పందాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు ఈ పందాలను చూసేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తరలి వచ్చారు అలాగే మంగళ వారం జిల్లాస్థాయి ఎడ్ల బండ్ల పందాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు అలాగే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు పోటీలలో గెలుపొందిన వారికీ బహుమతులు.

# జిల్లాలో నాలుగు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన

**- వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ**

**- అమృత్ భారత్ స్టేషన్లుగా చీపురుపల్లి, కొత్తవలస, బొబ్బిలి**

**- జిల్లా కేంద్రంలో రైలు వంతెన నిర్మాణం**

విజయనగరంబ్యూరో ఫిబ్రవరి 26 :(మేజర్ న్యూస్):

జిల్లాలో మూడు రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి చేస్తూ అమృత భారత్ స్టేషన్లుగా రూపొందించడం, నగరంలోని బి.సి.కాలనీ ప్రాంతంలో రైల్వే ట్రాక్ పై నిర్మించనున్న పైవంతెన నిర్మాణ పనులకు భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోది సోమవారం వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేశారు. నగరంలోని బి.సి.కాలనీ ప్రాంతంలోని మ్యాంగో యార్డు నుంచి రైల్వే ట్రాక్ దాటేందుకు వీలుగా రూ.48.98 కోట్లతో రైల్వేశాఖ నిర్మించనున్న వంతెన పనులకు, కొత్తవలసలో రూ.18.77 కోట్లు, చీపురుపల్లిలో రూ.21 కోట్లతో, బొబ్బిలిలో రూ.16 కోట్లతో అమృతభారత్ స్టేషన్లుగా అభివృద్ధి చేసే పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. దేశవ్యాప్తంగా రూ.41 వేల కోట్లతో 553 రైల్వేస్టేషన్‌లను అమృతభారత్ స్టేషన్‌లుగా పునరాభివృద్ధి చేసే పనులకు, 1500 రైల్వే పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి చేసిన శంకుస్థాపనల్లో భాగంగా జిల్లాలో చేపట్టే రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. నగరంలోని మ్యాంగో యార్డు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర కార్పొరేటర్లు చందక శ్రీను, బి.పద్మావతి, వాల్తేరులోని డిప్యూటీ చీఫ్ సిగ్నలింగ్ టెలికాం ఇంజనీర్ సిహెచ్.వి.కారుణ్య, బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు శివప్రసాదరెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని పైవంతెన పనులకు శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విటి అగ్రహారం జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.ఎస్.వి.టి.రాజేశ్వరరావు, రైల్వే అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విటి అగ్రహారం హైస్కూలులో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్, క్విజ్ పోటీల విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# గంజాయి పట్టివేత: నలుగురు అరెస్ట్



**అరకులోయ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** అంతర్రాష్ట్రం ఒడిస్సా నుంచి పట్టణ ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్నట్టు అరకులోయ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రుద్రశేఖర్ తెలిపారు. స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జైపూర్ జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తూ అక్రమంగా రవాణా అవుతున్న 100 కిలోల గంజాయిని పట్టుకున్నామన్నారు. మహేంద్ర వాహనంలో తరలిస్తున్న గంజాయిని స్వాధీనపరచుకోవడంతో పాటు రవాణాకు ఉపయోగించిన వాహనాన్ని సీజ్ చేసినట్టు ఆయన చెప్పారు. గుట్టుచప్పుడు కాకుండా నలుగురు వ్యక్తులు గంజాయిని తరలిస్తున్నట్టు ముందుగా సమాచారం అందుకున్న దుంబ్రిగుడ మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్ జైపూర్ జంక్షన్ వద్ద నిఘా వేసి దాడి చేసి విలువైన గంజాయిని పట్టుకున్నట్టు ఆయన తెలిపారు. గంజాయిని తరలిస్తున్న నలుగురు నిందితులు జగపతి, సంతోష్, శంకర్రావు, సంతోష్ కుమార్ ల పై కేసు నమోదు చేసి కోర్టు హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్ నిమిత్తం జైలుకు తరలించినట్టు స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్. రుద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా దుంబ్రిగుడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ను సర్కిల్ ఇన్స్పెక్టర్ అభినందించారు.

# రూ.16.31 కోట్లతో రైల్వే స్టేషన్లో సుందరీకరణ పనులు



**అరకులోయ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** అరకు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్ పద్ధతిలో దేశంలోని పలు రైల్వే స్టేషన్లలో సుందరీకరణ పనులకు సంబంధించి శంకుస్థాపన చేయగా, స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాల ప్రారంభోత్సవ ప్రక్రియను అల్లూరి సీతారామరాజు జిల్లా సంయుక్త కలెక్టర్, రైల్వేశాఖాధికారులు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన 16.31 కోట్ల రూపాయల నిధులతో అరకు రైల్వే స్టేషన్లో ఆధునీకరణ పనులు చేపట్టనున్నారు. అమృత్ భారత్ స్టేషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్ లో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించడంతోపాటు మెరుగైన భవనాలు, విశాలమైన వెయిటింగ్ హాల్, పురుషులు, మహిళలకు అవసరమైన మరుగుదొడ్లు తదితర వంటివి నిర్మించనున్నారు. ఈ అభివృద్ధి పనులతో పాటు శాశ్వత ప్రాతిపదికన రైల్వే స్టేషన్ లోపల భాగంలో, స్టేషన్ పరిసరాల్లో పునరాభివృద్ధి కార్యకలాపాలు చేపట్టేందుకు రైల్వే శాఖ అధికారులు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేశారు. 1966- 67 వ సంవత్సరంలో ప్రారంభమైన కొత్తవలస-కిరండోలు ఏకైక రైలు మార్గంలో ఉన్న అరకు రైల్వే స్టేషన్ ను కేంద్ర ప్రభుత్వం గుర్తించి స్టేషన్ పునరాభివృద్ధికి నిధులు మంజూరు చేయడం హర్షణీయమని రైల్వేశాఖ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అరకు రైల్వే స్టేషన్ సుందరీకరణ పనుల శంకుస్థాపన కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పాఠశాలలు, కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు పలు అంశాలపై రైల్వేశాఖ అధికారులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, రైల్వేశాఖాధికారుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇద్దరు బాలికల నృత్య ప్రదర్శనలు, మరో విద్యార్థిని దేశ గీతాలపన అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ భావన విశిష్ట, ఎఫ్ ఎ అండ్ సి ఏ ఓ, డబ్ల్యూ అండ్ ఎస్ అండ్ సీఎం ఐటి వై. ఆనంద్, వాల్తేరు సీనియర్ డిఈ ఈ పండిటం, వాల్తేరు డి ఎఫ్ ఎం సుసన్ బ్లెస్సి బక్కి, అరకు రైల్వే ఏడియన్ దిలీప్ కుమార్ స్వాన్, రైల్వేఎఎస్ఐ ఆర్ఎం. మోహన్, రైల్వే సిబ్బంది పీవీ. రవికమార్, ఎంపీడీవో సిహెచ్. వెంకటేష్, తహసీల్దార్ పి. సోమేశ్వర రావు, స్థానిక జెడ్పిటిసి శెట్టి రోషిణి, ఎంపీటీసీ దురియా. ఆనంద్ కుమార్, అరకులోయ వర్తక సంఘం ప్రతినిధి బేతా. రాజారావు, బిజెపి నాయకులు కురుసా. ఉమామహేశ్వరరావు, కురుసా.పార్వతమ్మ, రామచందర్, రవికుమార్, మూర్తి, పలువురు రైల్వే శాఖ అధికారులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి



**వంగర, ఫిబ్రవరి 25, మేజర్‌న్యూస్:** జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి సత్యప్రసాద్ గారిని నేతాజీ మాజీ సైనికుల సంఘం సభ్యులు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువతో సన్మానించిరి . అనంతరం ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు పెద్దింటి గుణాకర రావు మాట్లాడుతూ మాజీ సైనికుల సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న సైనికపురి కాలనీ, మరియు సి ఎస్ డి కాంటీన్ ఈసిహెచ్ఎస్ క్లినిక్ ఏర్పాట్లు గురించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సిరిపురపు శ్రీనివాసరావు ,కోశాధికారి ప్రకాష్ రావు, యేసుదాసు, గణపతి రావు, చలుమూరి హరనాథ్ , రామారావు, శ్రీనివాసరావు, బొడ్డేపల్లి జగన్నాథం .జి ,శివకుమార్, డి శ్రీనివాసరావు, పి మన్మధరావు మరియు ఎస్ఎన్ రాజు, వై. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన

# ఎస్ఐ అశోక్ బాబు



**నరసన్నపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించిన నరసన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ అశోక బాబు. ఈ సందర్భంగా వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, పట్టణ ప్రాంతాలలో ప్రయాణం చేసేటప్పుడు అతివేగంగా వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని, అనుమతి పత్రాలు లేని వాహనాలు రోడ్లపై నడుపు రాదని, మైనర్ బాలబాలికలు ద్విచక్ర వాహనాలు నడపకూడదని వాహన చోధకులకు విజ్ఞప్తి చేశారు . ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపై కేసులు నమోదు చేసి అపరాధ రుసములు విధిస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరో అజమాయిషీ చాలాయిస్తే అవమానంగా భావిస్తాం

## రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు



***శ్రీకాకుళం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:*** *రాష్ట్రంలో ఎక్కడ నుంచో బయట వాళ్ళు వచ్చి అజమాయిసీ చాలా ఇస్తామంటే అవమానంగా భావిస్తామని రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం ప్రశాంతతకు నిలయమని ఇక్కడ ఇతరుల ఒత్తిడి పనికిరాదని అన్నారు. కళింగ కోమటి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా ప్రతినిధులు అవినీతికి దూరంగా ఉండాలని వేరొకరి ఆస్తి కోసం కక్కుర్తి పడే మనస్తత్వం ఉండకూడదని, అయాచితంగా లబ్ధి పొందాలని ప్రజాప్రతినిధులు అనుకోకూడదు అని అన్నారు. శ్రీకాకుళం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా నేను అభివృద్ధి చేశానని, ఎవరో ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ భూముల దోచేస్తామంటే పొమ్మన్నానన్నారు. అలా వచ్చిన వారు ఏ పార్టీకి చెందిన వారన్నది నాకు అనవసరమని ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పెత్తనం చేయడం ఏమిటని ప్రశ్నించారు. శ్రీకాకుళం సహజ వనరులకు నిలయమని ఈ ప్రాంతాన్ని చూసి పక్క జిల్లాల నుంచి దోచుకోవడానికి ఇక్కడికి వస్తున్నారని అటువంటి వారి పట్ల జాగ్రుతి వ్యవహరించాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రజల అభిమానంతో ఎన్నికల్లో గెలుస్తున్నానని జిల్లాలో ఎక్కడ పోటీ చేసిన గెలుస్తానన్నారు. అందరు సహకారంతో మూడుసార్లు శ్రీకాకుళం నుంచి గెలవడం ఆనందంగా ఉందని ఈసారి ఎన్నికల్లో పోటీ చేయనని* ముఖ్యమంత్రికి చెప్పిన పార్టీని సమన్వయ పరిచి నడిపించాలని ఆయన సూచించారని ఆయనే మాటకు కట్టుబడి ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని అన్నారు.

# మండలంలో బీజేపీ పోరు యాత్ర



**జి.మాడుగుల, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండలం లోని నిట్టపుట్టు, సీకుంబంధ, ఏడు చావడ్లు, గ్రామాల్లో బీజేపీ మండల అధ్యక్షులు నూకరాజు ఆధ్వర్యంలో సోమవారం ప్రజా పోరు యాత్ర -2 నిర్వహిం చారు. బీజేపీ గిరిజన మోర్చా మేధావుల విభాగం రాష్ట్ర కన్వినర్ శ్రీ మతి కురుస పార్వతమ్మ ముఖ్య అతిధిగా పాల్గొని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పధకాలను ప్రజలకు వివరించారు, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల ను రాష్ట్ర ప్రజలకు అందించడంలో విఫలం అయినా వైస్సార్సీపీ ప్రభుత్వం వైపల్యాలను ఎండగట్టారు, దేశంలో రాష్ట్రం లో బీజేపీ సర్కార్ ఉంటేనే అభివృద్ధి సాధ్యం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకు లు కటారి పార్వతమ్మ, సాగెని సింహ చలం, సాగెని చిరంజీవి, గండేరు లక్ష్మణ చారి, సుబ్బారావు, గణేష్, గిరిజన ప్రజలు, యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

### వృద్ధుల ఉపకరణాల పంపిణీ కొరకు
# నేటి నుంచి ప్రత్యేక శిబిరాలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్: రాష్ట్రీయ వయోశ్రీ యోజన పథకంలో భాగంగా 60 ఏళ్ల దాటిన వయో వృద్ధులకు ఉచితంగా ఉపకరణాలు పంపిణీ చేసే నిమిత్తం జిల్లావ్యాప్తంగా పలు చోట్ల ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జున తెలిపారు. విశాఖపట్టణం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఆరు చోట్ల, విజయనగరం జిల్లా ఎస్.కోట నియోజకవర్గ పరిధిలో రెండు చోట్ల శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. శిబిరాల్లో అలింకో సౌజన్యంతో తయారు చేసిన ఉపకరణాలను వృద్ధులకు ఉచితంగా పంపిణీ చేస్తారని చెప్పారు. వయో వృద్ధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటన ద్వారా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నెల 27వ తేదీన పెదజాలారిపేటలోని జీవీఎంసీ పాఠశాల మైదానంలో, 28న ఒన్ టౌన్ పరిధిలోని పోర్టు స్టేడియంలో, 29న గాజువాక పరిధి గంగవరంలో రామాలయం సెంటర్ వద్దనున్న కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్లో, మార్చి 01న ఎస్.కోట దగ్గర జీవీపీ మెడికల్ సెంటర్లో, 2న భీమిలి పరిధిలోని తగరపువలస ఫుట్ బాల్ కోర్టులో, 3న కైలాసపురంలోని డీఎల్బీ గ్రౌండ్ వద్ద, 4న గోపాలపట్నం జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో, 5వ తేదీన మంగళపాలెం గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు పరిధిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# మహిళామణులే జగనన్నకు సైనికులు

**ఎమ్మెల్సీ, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి**



అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:మహిళామణులే సీఎం జగనన్నకు సైనికులని ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వరుదు కల్యాణి అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాకే ఈ రాష్ట్రంలో అంత స్థాయిలో సంక్షేమం, అభివృద్ధి కనిపిస్తున్నాయన్నారు. అనకాపల్లి జిల్లాలో నూతన మహిళా విభాగ సభ్యులతో దేవరాపల్లి మండలం తారువాలో ఆమె ఓ సమావేశం నిర్వహించారు. ఆ జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈర్లె అనురాధ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, స్టేట్ మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్లు, జోనల్ ఇన్చార్జిలు, రాష్ట్ర మహిళా కమిటీ సభ్యులు, జిల్లా మహిళా కమిటీ సభ్యులు పాల్గొని వారి అభిప్రాయాల్ని వెల్లడిరచారు.

ఇన్నాళ్లూ ఒకటి..ఇప్పుడు మరో ఎత్తు

ఎన్నికలకు ఇంకా కొద్దిరోజులే సమయం ఉందని, ఇప్పటి వరకు కష్టపడిరది ఒక ఎత్తు ఇక ముందు కష్టపడబోయేది మరో ఎత్తు అని కల్యాణి అన్నారు. జగనన్న చేసిన మంచిని ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సీఎం జగన్ విప్లవాత్మక మార్పులు తెచ్చారని, మహిళల రక్షణ కోసం దిశా యాప్, దిశా చట్టం తీసుకువచ్చారన్నారు. కార్యక్రమంలో మహిళా విభాగ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మాధవి వర్మ, రమణి కుమారి, మహిళా విభాగ జోనల్ ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మి, జనరల్ సెక్రెటరీ దేవీ విశాలాక్షి, సెక్రటరీ రాజేశ్వరి, అనకాపల్లి జిల్లా ఎస్సీ విభాగ ప్రెసిడెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల న్యాయమైన 16 డిమాండ్లను పరిష్కరించాలి

**దారి మళ్లించిన రూ. 8629**

**కోట్ల పంచాయతీ నిధులను వెంటనే విడుదల చేయాలి**

**- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్.**

అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని సర్పంచుల న్యాయమైన 16 డిమాండ్లను పరిష్కరించాలని, ప్రభుత్వం దారి మళ్లించిన రూ. 8629 కోట్ల పంచాయతీ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాబు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని అన్నారు. సర్పంచులకు రాష్ట్రంలో ఎక్కడ కూడా తగిన గుర్తింపు





లేదని తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సర్పంచులు అందరూ ఒక తాటిపై వచ్చి మా నిధులు ఇవ్వలేని పక్షంలోని వైయస్సార్సీపి పార్టీ నుండి ఎవరు నిలబడిన ఓడిస్తామని గంటపదంగా తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం దగ్గర వైవి సుబ్బారెడ్డి కారును అడ్డగించి సర్పంచుల డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచుల సంఘం సభ్యులు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ చాంబర్ వైస్ ప్రెసిడెంట్ వినోదరాజు, పంచాయతీరాజ్ వైస్ ప్రెసిడెంట్ చింతకాయల ముత్యాలు, పంచాయతీరాజ్ వైస్ ప్రెసిడెంట్ వానపల్లి ముత్యాలరావు, అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు, అల్లూరి సీతారామరాజు జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు బొర్రా నాగరాజు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సర్పంచుల సంఘం దాడి ఎరుకు నాయుడు, రాష్ట్ర కార్యదర్శి సర్పంచుల సంఘం గొర్రె పార్టీ వెంకటలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సర్పంచుల సంఘం సన్యాసినాయుడు, రాష్ట్ర సర్పంచుల సంఘాలకు చెందిన రాష్ట్ర జిల్లా కమిటీ నాయకులు జిల్లాకు చెందిన సర్పంచులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# స్వరూపానందేంద్ర ఆశీస్సులు అందుకున్న వైవీ సుబ్బారెడ్డి



విశాఖపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్: రాజ్యసభ సభ్యులుగా నూతనంగా ఎంపికైన సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి సోమవారం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని సందర్శించి పూజలు చేసారు. అనంతరం స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల ఆశీస్సులు అందుకున్నారు. రాజ్యసభ సభ్యుని హెూదాలో కార్యదక్షతతో పనిచేసేలా దీవించమని పీఠాధిపతులను వైవీ సుబ్బారెడ్డి కోరారు. అమ్మవారి అనుగ్రహంతో శక్తవంచన లేకుండా పని చేస్తానని తెలిపారు

### విద్యార్థులకు వరం
# బ్యాంకు విద్యారుణం
### -జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్ ఉన్నత విద్యల కొరకు బ్యాంకులు ఇచ్చే విద్యారుణం విద్యార్థులకు ఒక వరమని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి చెప్పారు. సోమవారం ఆయన కలెక్టరు కార్యాలయంలో భారతీయ రిజర్వ్ బ్యాంకు వారి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత, అవసరం వున్న విద్యార్థినీ విద్యార్థులు తమకు కేవలం బ్యాంకు ఖాతా ఉన్నట్లయితే విద్యారుణం పొందవచ్చున్నారు. రూ. 4 లక్షలవరకు తీసుకునే రుణానికి ఎటువంటి తాకట్టు ఉండదని చెప్పారు. కోర్సు పూర్తయిన ఒక సంవత్సరం తరువాత తిరిగి చెల్లింపులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ క్రమ శిక్షణగల పార్టీ

**టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలి.**

**- మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ**



అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ను పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు సోమవారం కలిసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీ క్రమ శిక్షణగల పార్టీ అనీ,టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలని కోరారు. కార్యకర్తలు కృషి వల్లే పార్టీ ఇచ్చిన అన్నీ కార్యక్రమాలలో మొదటి స్థానంలో నిలిచామని అన్నారు. ఈ సంధర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. రెండు, మూడు రోజులలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడుతో జరిగిన చర్చలు విషయాలను శ్రేణులకు వివరంగా చెబుతానని అన్నారు. ఈ సమావేశంలో మండల టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దేముని గుమ్మం వెంకటేశ్వర స్వామిని దర్శించిన భక్తులు.



అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్: మాఘ పౌర్ణమి సందర్భంగా దేముని గుమ్మం వెంకటేశ్వర స్వామి ఆలయంలో అనకాపల్లి పట్టణంలోని గొల్ల వీధి చినరాజు పేట కి చెందిన పలువురు భక్తులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ధర్మకర్త ఉమ్మిని పైడిరాజు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భక్తులకు స్వామివారి కండువాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో మడగల రాజశేఖర్, మడగల శ్రీనివాసరావు, పూడి సూరిబాబు, పిల్లల అప్పల సూర్య నారాయణ, పిల్లల శివ అప్పారావు, పిల్లల రమణబాబు, కాలేపు తాతాజీ, రోమాల మల్లేశ్వరరావు, చింతలపూడి వాసు, నాగులాపల్లి విజయశంకర్, నాగులాపల్లి సతీష్, మొల్లి అప్పారావు, కోన అప్పారావు, ఆరిపాక శ్రీను, వానపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హైస్కూల్ నాడు నేడు నిధులు దుర్వినియోగంపై నీరు గారిన దర్యాప్తు?

## హెడ్ మాస్టర్ లెటర్‌తో అటకెక్కిన విచారణ?




**వంగర, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** వంగర మండలంలోని ఎం.శీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల అభివృద్ధి పనులకు మంజూరైన రూ. 41 లక్షల వరకూ నాడు,నేడు నిధులు దిర్వునియోగం పై దర్యాప్తు జరిపిస్తామని నేరుగా డీ ఈ వో తెలిపి నెలలు గడుస్తున్నా ఇంతవరకూ విచారణ జరగ లేదు.ఈ నిధులు వినియోగించారా!లేదా నన్న దానిపై దర్యాప్తు జరప కుండా నీరు గార్చిన ట్లు కనిపిస్తుందన్నఆరోపణలున్నాయి.ఎందుచేత నంటే ఈ రూ.45 లక్షలు ఖర్చు చేసినట్లు ప్రస్తుత ఎం.సీతారాంపురం హెచ్ ఎం పద్మావతి పై ఒత్తిడి తెచ్చి ఒక లేఖను వ్రాయించి డీఈఓ తీసు కొన్నట్లు ఆరోపణలున్నాయి.ఈ నిదులు పై విచారణ చేపించి,అవసరమైన చర్యలుతీసుకోవలసిన అధికార యంత్రాంగం,అవినీతికి వంత పలుకు తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దర్యాప్తు అవసరం లేకుండా నిధులు ఖర్చు చేసినట్లు ఆ అమాయక మహిళా హెచ్ ఎంను డీ ఈ ఓ ఒత్తిడి కి భయపడి ఆమెకు సంబంధం లేక పోయినప్పటకీ,ఇంత పెద్ద మొత్తంలోఈ లక్షలాది రూపాయల ప్రభుత్వ నిధులుతాము ఈ హై స్కూల్లో పనిచేయినటువంటి 2021 లోపల ఖర్చు చేసినట్లు డీఈఓ కి లెటరు వ్రాయించి తీసు కొన్నట్లు తెలిసింది. అభివృద్ధి పనులకుప్రభుత్వం కేటాయించిన ఈ నాడు నేడు నిధులు దుర్వినియోగం పైవిచారణ ఈ విధంగా ఆ లేఖతో డీ ఈ ఓ బదిలీ పై వెళ్లినట్లు తెలిసింది.గత డిశంబరు నెలలోనే జరిపిస్తామని నేరుగా విజయనగరం ఈ డిఈవో లింగేశ్వర రెడ్డిస్వయంగా తెలియజేసి నెలలు దాటుతున్నప్పటకీ ఇంతవరకూ విచారణ ఊసేలేకపోవటం దర్యాప్తు జరపరన్నది ప్రత్యేకంగాచెప్పక్కర్లేదన్నది వేరే చెప్పనవసరంలేదు.వంగర ఎంఈవో కు ఖర్చులకు సంబం దించి సమగ్రమైన సమాచారం ఇవ్వ లేదన్న విషయాన్ని డీ ఈవో ను ప్రశ్నించటం అప్పట్లో వారంలో గాఎక్జిక్యూటివ్ఇంజనీరు తో దర్యాప్తు జరపించనున్నట్లు స్వయంగా డీఈవోలింగేశ్వర రెడ్డి తెలియజేసినవిషయం తెలిసిందే.అయితే ఈ నిధులు వినియోగం ఏవిధంగా జరిగిందీ,పనులు ఏ మాత్రం జరిగిందీ అన్నది అంతుబట్టటం లేదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఇంత పెద్ద మొత్తంలో నిదులు దుర్విని యోగం పై ఎటువంటి విచారణ సంబందిత అధికారులు నీరు గార్చటం,దర్యాప్తుం పై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయిఈనిధులు ఖర్చులు వ్యత్యాసాలు కు సంబందించిన సమగ్రమైన సమాచారం ఎప్పటికీ ఇవ్వలేదని నేరుగా జిల్లా విద్యా శాఖాధికారికి మండల విద్యాశాఖాదికారే మొదటి విడత లో మంజూరైన ఈనాడు,నేడు నిధులు సుమారుగా రూ.41 లక్షల నిధులు వినియోగం నకు సంబంధించి గతమూడు న్నరేళ్లుగా ఎటువంటి సమాచా రం ఇవ్వని విషయం స్వయంగా ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఇంతవరకూ ఈనాడు,నేడు నిధులు వినియోగం పైఎటువంటి బిల్లులు సమర్పించక పోవటంతో, ఈ నిధులు లో పలు అక్రమాలు చోటు చేసుకు న్నాయన్న అనుమానాలు సర్వత్రా వ్యక్తంమౌతున్నాయి. మొదట ఫేజులో 2021లోపల ఈ లక్షలాది రూపాయలు ప్రభుత్వం మంజూరుచేసినటువంటి ఈ నిధులు అక్రమంగా దోపిడీ చేసినట్లు తెలిసింది.ఏవో ఉన్నటువంటి పాత భవనాలకు రంగులు తదితర నామమాత్రపు పనులు చేసినట్లు కనిపిస్తుందే తప్ప, శాశ్విత పనులు చేసినట్లు కనిపించ లేదన్న ఆరోపణలున్నాయి. పాఠశాల వద్ద ఉన్నటువంటి ఏవో నామ మాత్రపుపనులు చేసి,మెటీరియల్ తెచ్చి పనులు చేసినట్లు ఒచర్లుసృష్టించి ఈ నిధులు విద్యా కమిటీచైర్మెన్, నాటి హెడ్ మాస్టర్ కు మాయమాటలు చెప్పి ఈ నిధులుఖర్చు చూపించి స్వాహా చేసినట్లువిమర్శలున్నాయి.ఇదంతా మండల విద్యాశాఖాదికారి జిల్లావిద్యాశాధికారి కి ఫిర్యాదు చేయటం తో అక్కడ అవినీతి బాగోతం బట్టబయలైందన్న విషయం తెలిసిందే.ఈ నిధులు ఖర్చు వివరాలలో అక్రమాలు బయటపడిందిని ఆ గ్రామస్థులు చర్చించు కోవడం వల్ల అంతటా ఈ విషయంబట్ట బయలైందన్న సంగతి తెలిసిందే. ఫస్ట్ ఫేజ్ లోమంజూ రైన నాడు,నేడు నిధులు ఈ విధంగా దుర్వినియోగం కావటంతో ప్రస్తుతం ఆ హైస్కూల్ కు సెకండ్ ఫేజ్ లో మంజూరైన నాడు, నేడు నిధులు రూ. 22లక్షలరూపాయలు మంజూరు కావడం, ఈనిధులతో ప్రస్తుతం అదనపు భవనాలు కొత్తగా నిర్మాణపు పనులు చేపట్టారు.హైస్కూల్ విద్యా కమిటీ ఛైర్మెన్ ఆ ధ్వర్యంలో భవననిర్మాణపు పనులు చేస్తున్నారు. అంతేకా కుండా అక్కడ టాయిలెట్స్ తదితర పనులుచే యటానికి సుమారుగా రూ.30 లక్షలరూపాయలు మంజూరైనట్లు పాఠశాల ఉపా ధ్యాయుల సమా చారం మేరకు తెలిసింది.ఈ నిధులు దుర్వినియోగం పై ఎం.శీతారాంపురం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతిని సంప్రదించగా తాను2021లోఎం.శీతారాంపురం హెడ్ మాస్టారు గా బాధ్యతలు చేపట్టానని, తాను పనిచేసినప్పుడు ఈ నిధులు వినియోగించలేదని తనకంటే ముందు న్నటువంటి హెచ్ఎంగా పనిచేసిన శ్రీనివాస రావు సమయం లో జరిగాయనీ, ఖర్చులు వివరాలు తమకు పూర్తిగా తెలియదని ఆమె ముందుగా వివరించి తదుపరి డీఈవో కు లెటర్ ద్వారా ఖర్చులు వివరాలు వ్రాసి ఇచ్చినట్లు పేర్కొంటూ, ప్రస్తుతం తన వద్ద నాటి రసీదు ల జిరాక్సు కాపీలు కొన్ను న్నాయని చెబుతున్నారే తప్ప మరే విషయాన్ని వెల్లడించలేదు.

# విద్యుత్ ఆదాపై అవగాహన



**ఆనందపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** విద్యుత్ ఆదాపై అవగాహన కార్యక్రమంం నడింపల్లిసత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల యూనిట్ ఆద్వర్యంలో ఆనందపురం మండలం లో గల కణమం, గ్రామంలో నాల్గవ రోజు గ్రామం లో పునరుత్పాదక శక్తి సంరక్షణ, తక్కువ విద్యుత్ వినియోగం, అవగాహన ర్యాలీ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ ను ఆధా చేసే ఎల్.ఈ.డీ బల్బ్ను ను గ్రామ ప్రజలకు పంపిణీ, చేయడంతోపాటు ఈ కార్యక్రమం గ్రామం లో ఇంకుడు గుంతలు నిర్మించటం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఉత్సాహం గా సహకరించారు. ఈ సందర్భంగా గా ఎన్ ఎస్ ఆర్ ఐ టి కళాశాల యాజమాన్యాన్ని , ప్రిన్సిపల్ శంభు ప్రసాద్, డైరెక్టర్ రాజ మురగ దాస్, హరగోపాల్, మరియు విద్యార్థులు ని అభినందించేను.

## పి.ఎల్ పురం, నామవరం గ్రామాల్లో

# అండర్ పాస్ బ్రిడ్జిలు ప్రారంభం



**పాయకరావుపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమృత్సర్ స్టేషన్ పథకంలో భాగంగా మండలంలోని పి.యల్ పురం, నామ వరం గ్రామాల్లో రైల్వే ట్రాక్ వద్ద నిర్మించిన అండర్ పాస్ బ్రిడ్జిలను సోమవా రం రైల్వే అధికారులు ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించగా అదే సమ యంలో ఇక్కడ రైల్వే అధికారులు రవితేజ ఏ.డి.ఈ ఆపరేషన్స్ విజయవాడ పి.ఎల్ పురం అండర్ పాస్ బ్రిడ్జ్ ను,దక్షిణ మధ్య రైల్వే ఏపీవో శైలు సుధాక ర్ నామవరం అండర్ పాస్ బ్రిడ్జను ప్రారంభించారు.ప్రారంభోత్సవం సంద ర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అల రించాయి. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ఎస్.ప్రకాష్, డి.రోజా, మ స్తాన్ వల్లి, సి.ఐ అప్పలరాజు, ఎంపీడీవో కే.స్వప్న, డిప్యూటీ తహసిల్దార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు, పి.ఎల్ పురం సర్పంచ్ పడాల సోమన్న దొర,నామవరం సర్పంచ్ కురందాసు శివ, వేముల వెంకటేశ్వరరావు, బిజెపి కన్వీనర్ శ్రీ రంగం రమేష్ పాల్గొన్నారు.

## మద్యనిషేధం చేసికె ఓట్లు అదుగుతానన్న

# హామీ జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి

### పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి



**పాడేరు, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మద్యం రేట్లను 3 రెట్లు పెంచాడు ఈ జగన్ రెడ్డి. 57 నెలల పాలనలో సుమారు 2 లక్షలు కోట్ల నాసిరకం మద్యం అమ్మి, వాటిద్వారా సమకూరిన లక్షకోట్లు ఆదాయాన్ని తాడేపల్లి ప్యాలెస్ కు తీసుకెళ్ళాడని, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గెట్టి ఈశ్వరి ఆరోపించారు. సోమవారం ఆమెనివాస గృహ ముందు విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ నాసిరకం మద్యం తాగిన వారిలో దాదాపు 35 లక్షల మంది ఆరోగ్యాలు దెబ్బతిని అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలయ్యారని, అందులో 30 వేలమంది ప్రాణాలు కోల్పోయన్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు.నాసిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ బారిన పడ్డ యువత నిర్వీర్యం అయిపోతున్నారు.జగన్ రెడ్డి నాసిరకం మద్యం వల్ల అత్యాచారాలు, నేరాలు భారీగా పెరిగాయన్నారు. రాబోయే 15 ఏళ్ళ పాటు మద్యం ఆదాయం తాకట్టు పెట్టి రూ.40 వేల కోట్లు అప్పు తెచ్చి తాడేపల్లి ప్యాలెస్ లో దాచుకొన్నారు.వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో 4 లక్షల బెల్టు షాపులు, మొబైల్ షాపులు పెట్టించి ప్రజల రక్తమాంసాలతో మద్యం వ్యాపారం చేస్తున్నా రు. మద్యం షాపు ల్లో నగదు లావాదేవీలు మాత్రమే చేస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ఎందుకు అనుమతించటం లేదు? అవినీతి కోసమే నగదు పేమెంట్స్ చేస్తున్నారు. ఈ నాసిరకం మద్యంలో ఒక్క జగన్ మాత్రమే లక్ష కోట్ల కమిషన్ కొట్టేశారు. మిగితా వైకాపా నేతలు కూడా వేల కోట్ల రూపాయలు కొట్టేశారని ఆరోపించారు. మద్యం అక్రమ వ్యాపారం మొత్తం జగన్, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి సిండికేట్ ద్వారానే జరుగుతుందన్నారు. మద్యం మహమ్మారికి వీరే బాధ్యులన్నారు.ఈ నాసిరకం మద్యం పోవాలంటే మహిళల మాంగల్యాలు మంట కలవకూడదంటే జగన్ పోవాలి... చంద్రన్నే రావాలి అన్నారు.

# పినవేమలిలో బాబు ష్యూరిటీ, భవిష్యత్ గ్యారంటీ



**విజయనగరం రూరల్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం తెలుగుదేశం – జనసేన పార్టీల విజయనగరం శాసనసభ ఉమ్మడి అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పినవేమలి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బొద్దుల నరసింగరావు, గంటా పొలినాయుడు, వేచలపు శ్రీనివాసరావు,అవనాపు విజయ్ఘు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగాం సంగమేశ్వరుని మహాశివరాత్రి జాతర ప్రసాదం పాట రూ. 81వేలు

**వంగర, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన దేవాలయాల్లో ఒకటైన శ్రీ సంగాం సంగమేశ్వర స్వామి పవిత్ర పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఆలయ జాతర లో ప్రసాదం అమ్మకం పాట రూ.81 వేల రూపాయలకు చేజిక్కించుకున్నారు.సంగాం గ్రామానికి చెందిన గొర్లి సంగంన్నాయు దు దక్కించుకున్నారు.సోమవారంనాడు ఆలయ ఈ వో,ఆలయ కమిటీ అధ్యర్యంలో నిర్వ హించిన ఈ లడ్డు,పులిహోర వేలంపాటలోఆరుగురు వ్యక్తులు పాల్గొన్నారు.ముందుగా ఈ ఆరుగురు పాటకు ఒక్కొక్కరు రూ.20 వేల వంతున డిపాజిట్ చేశారు.ఈ ఆరుగురుతో బహిరంగ వేలం పాటలో పాల్గొన్న గొర్లిసంగ న్నాయుడు 81 వేల రూపాయలకు పాటను దక్కించుకున్నారు.ఈ మేరకు ఈవో,ఆలయ చైర్మన్ బోను నాగ రాజు తెలిపారు. గత సం వ్సత్సరం ప్రసాదం లడ్డు,పులి హోర పాటరూ. 73వేలకు పాడగా, ఈ ఏడాది రూ. 81వేల రూపాయలకు వెళ్ళింది. వారం రోజులు జరిగే ఈ సంగాం సంగమేశ్వర జాతరలో భక్తులు లడ్డు,పులిహోర భక్తులకు విక్రయిస్తారు. ఈ కార్యక్రమంలో ఈవో శివకేశవరావు,చైర్మన్ తో పాటుగా ఎంపీటీసీ ప్రతినిది గేదెల రామ కృష్ణ, డాక్టర్ ఉగిరి ముత్యాలరావు.ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధాంతం గణపతి తో పాటు బహిరంగ వేలం పాటకు వచ్చిన వారు పాల్గొన్నారు.




# సిద్ధం అంటూ ఉప్పెనల కదిలిన చిక్కాల సైన్యం



**పాయకరావుపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** అద్దు రోడ్డులో జరుగుతున్న సిద్ధం కార్యక్రమానికి సోమవారం పాయకరావుపేట మండలం నుంచి జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్,వైకాపా మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో వైసిపి శ్రేణులు మేము సిద్ధం అంటూ ఉప్పెనల కదిలి వెళ్లారు.పాయకరావుపేట టౌన్ అలాగే మండలంలోని ప్రతి గ్రామం నుంచి వైసీపీ పార్టీకి చెందిన ప్రజా ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు ఆటోలలో, కారులలో, ద్విచక్ర వాహనాల్లో పెద్ద సంఖ్యలో బయలుదేరి ఒకచోట సమూహంలో చేరి తమ ప్రియతమ నాయకుడు చిక్కాల రామారావును అనుసరిస్తూ జై జగన్ జై చిక్కాల అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ ర్యాలీతో సిద్ధం సభకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు నల్లమారమ్మ జాతర

## - చుట్టుపక్కల ఏడు గ్రామాల గ్రామ దేవత నల్లమారమ్మ తల్లి
## - భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి అమ్మవారు



**అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** భక్తుల కోరిన కోర్కెలు తీర్చే బంగారు తల్లి మా నల్ల మారమ్మ తల్లి. మండలంలోని సత్యానారాయణపు రం, రామాపురం, రామభద్రాపురం, బీఆర్టీ కాలనీ తదితర గ్రామాల్లో అమ్మవారి ఆలయాలు నిర్మించి చుట్టుపక్కల ఏడు గ్రామాలకు గ్రామ దేవతగా సుమారు 40 ఏళ్ళుగా నల్లమారమ్మ తల్లి పూజలందుకుంటున్నది. ప్రతి ఏటా మాఘ పౌర్ణమి తదుపరి వచ్చే మొదటి మంగళవారం నాడు అమ్మవారి జాతర ను అంగరంగ వైభవంగా నిర్వహిస్తుంటారు ఆయా ఆల య కమిటీ సభ్యులు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నేల వేషాలు, ఊరం తా విద్యుత్ అలంకరణలు, భారీ మందుగుండు సామాగ్రి నడుమ చూపురు లకు కన్నుల పండువగా వేలాది మంది భక్తుల రద్దీతో చాలా సందడిగా సాగుతుంది ఈ జాతర. కొత్తూరు జంక్షన్ మొదలుకొని కృష్ణాపురం, రామాపురం, ఉడా కాలనీ, బీఆర్టీ కాలనీ శివారు వరకు రహదారి నిండా విద్యుత్ అలంకరణలు, కళ్ళు చెదిరేలా ఆయా గ్రామాల మొదలు శివార్లలో భారీ విద్యుత్ అలంకరణలతో అర్చిలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు, జానపద కళా నృత్యాలు, తప్పెటగుళ్ళు, కోలాటాలు, చిడతలు తదితర వినోద కార్యక్రమాలలో అమ్మవారి జాతర ను నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథులుగా స్థానిక రాజకీయ నాయకులు, సంఘ సేవకులు జాతరకు హాజరై అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తానని నిర్వాహకులు తెలిపారు.

# రానున్న ఎన్నికలు భీమిలికి కీలకం అయ్యేలా సమీకరణాలు





**భీమునిపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** వైఎస్సార్ సీపీ పార్టీ అవంతి శ్రీనివాసరావు, టిడిపి-జన సేన గంటా శ్రీనివాసరావు, మన రాష్ట్రంలో భీమి లి నియోజకవర్గం లో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు అవంతి శ్రీనివాసరావుకి,గంట శ్రీనివాసరావు కి రాజకీయ ఒప్పందం ఉండేది. మరి ప్రస్తుత పరిస్థితుల్లో రాజకీయ ఒప్పందం లేదని చెప్పాలి. 2014లో భీమిలి నియోజకవర్గంలో గంటా శ్రీనివాసరావు కి ఎమ్మెల్యే గా టిడిపికి 38,000 మెజార్టీ వచ్చింది,ఆ మెజార్టీని ఈ రోజు వరకు ఎవరు క్రాస్ చేయలేదు. అవంతి శ్రీనివాసరావు - గంట శ్రీనివాసరావు ఇద్దరు నిలబడినట్టు అయితే భీమిలి రాజకీయం రసవత్తరంగా మారుతోంది. అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మాజీ మంత్రులు చుట్టూ భీమిలి రాజకీయం. భీమిలి నియోజికవర్గం నుంచి ఇద్దరు మాజీ మంత్రులు పోటీకి సై అంటున్నారు నిజం. రాష్ట్రం అంతా ఒకెత్తు, భీమిలి ఒకటే ఇంకోఎత్తు. ఇప్పటికే ఎవరికి వారు అస్త్రాలు ప్రయోగించుకుంటున్నరని సమాచారం. భీమిలి నియోజకవర్గంలో మరి కొద్ది రోజుల్లో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి.

# ఆంధ్రప్రదేశ్ నూతన ట్రైకర్ చైర్మన్‌గా జి. సురేద్ర నియామక

## రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్యులు జారీ



**పాడేరు, ఫిబ్రవరి 26, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకర్ చైర్మన్ గా రాయచోటి ప్రాంతానికి చెందిన జి సురేంద్ర ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉతర్యులు జారీ చేసింది. గతంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా కు చెందిన శతక బుల్లి బాబు ని ట్రైకర్ చైర్మన్ గా నియమిం చింది. ఈయన వై సి పి పార్టీ ఆవిర్భావం నుండి కార్యకర్త గా పని చేస్తూ జగన్ కు, పార్టీకి వీర విధేయుడిగా పేరొందారు 2924సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ కి టికెట్ ఆశించి బంగాపడ్డారు. పార్టీ సరైననిర్ణయం తీసుకోకుండా మధ్యలో వచ్చిన వారికి టికెట్ ప్రకటిం చడంతో అలక చెంది పార్టీకి, ట్రైకర్ చైర్మన్ పదవికి రాజీనామా చేసి షర్మిల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం తీసుకొన్నారు ఆ దింతో ట్రైకర్ చైర్మన్ పదవి కా లి కావడంతో సురేంద్రకు నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉతర్యులు చేసింది.

# పిఎం విశ్వకర్మ పథకం పై అవగాహన సదస్సు

**పాడేరు, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 28 బుధవారం ఉదయం 10 గంటలకు ఐటిడిఎ.సమావేశ మందిరంలో, పాడేరు సందు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం పైన భారత ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలోని, ఎమ్ఎస్ఎమ్ఈ - డెవలప్మెంట్ ఫెసిలిటేషన్ ఆఫీస్, విశాఖపట్నం మరియు జిల్లా పరిశ్రమల శాఖ (డిఐసి), డిఆర్డిఎ డిపిఓ అల్లూరి సీతారామ రాజు జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగనుంది. స్వయం ఉపాధి ప్రాతిపాదికన రంగంలో పైన పేర్కొన్న కుటుంబ ఆధారిత వ్యాపారాలలో నిమగ్నమైన చేతులు మరియు పనిముట్ల తో చేసే చేతి వృత్తిదారుల కొరకు అవగాహన సదస్సు నిర్వహించబ డుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం రిజిస్ట్రేషన్ చేయబడుతుంది కావున సంబంధిత కులవృత్తిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రధానమంత్రి విశ్వకర్మ పథకము ద్వారా వచ్చే లబ్ధిని పొందగలరు. ఇతర వివరాల కొరకు డి.వి.ఎస్.ఆర్. మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ వారి ఫోన్ నెంబర్ 9492689462 కు సంప్రదించగలరని కోరారు.

# జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలనీ ఆందోళన



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ శాఖ ఉద్యోగాల్లో గిరిజనులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించిన జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని ఒంటిపాక జంక్షన్ వద్ద యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఒంటిపాక గ్రామస్తులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జీవో నెంబర్ 3 తో పాటు ప్రత్యేక గిరిజన స్పెషల్ డిఎస్సి భర్తీ చేయాలని ఆ గ్రామ యువత, చిన్నారులు ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పది లక్షలు చెక్ అందజేసిన భీమిలి, శాసనసభ్యులు



**ఆనందపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం శొంట్యాం పంచాయతీ కి చెందిన పల్లా రమణ (49 ) లివర్ సిర్రోసిస్ సమస్యతో బాధపడుతుండటంతో వైద్య ఖర్చులు నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం చేయాలని శాశనసభ్యులు ను కోరడంతో వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి కి సిఫార్స్ చేసి ఈరోజు 10 లక్షలు రూ చెక్కును కుమారుడైన పల్లా దుర్గాప్రసాద్ కి అవంతి చేతులు మీదుగా అందివ్వడం జరిగింది సమస్య చెప్పిన వెంటనే సకాలం లో స్పం దించి సహాయం అందేలా చేసిన శాసనసభ్యులు కు ధన్యవాదాలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు వైస్ యంపిపి పాంద్రంకి శ్రీను, సర్పంచులు బి ఆర్ బి నాయుడు, షినగం అప్పలరాజు, లంక రాంబాబు, కోరాడ ముసలి నాయుడు, నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నివారణకు పటిష్ట చర్యలు

**- గిరిజన ప్రాంతాలలో బాల్య వివాహాల నివారణకు కృషి**
**- బాల్య వివాహాలను బాలికలు వ్యతిరేకించాలి**
**- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు**




**పాడేరు, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** బాల్య వివాహల నివారణకు పట్టిష్టమైన చర్యలు చేపడుతున్నామని ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు స్పష్టం చేసారు. స్థానిక కాఫీ హౌస్ లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు ఎన్. సూర్యలక్ష్మి అధ్యక్షతన బాల్య వివాహాల నివారణపై నిర్వహించిన అవగాహనా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అతిథులు చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో బాల్య వివాహాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికా విద్యకు, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎదగడానికి విద్య దోహద పడుతోందన్నారు. విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. సామాజిక మాధ్యమాలకు, దుర అలవాట్లకు యువత దూరంగా ఉండాలన్నారు. తలిదండ్రులు కాయకష్టం చేసి చదివిస్తున్నారని ఉన్నతంగా చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు ఐ. ఎ. ఎస్, ఐ.పి .ఎస్, గ్రూప్ –1 వంటి కొలువులు సాధిస్తున్నారని చెప్పారు. వృద్ధాప్యంలో తలిదండ్రులను ఆడపిల్లలే ఆదరిస్తున్నారని అన్నారు. టీనేజ్ పిల్లలు జాగ్రత్త గా వ్యవహరించాలని చెప్పారు. వసతి గృహాలలో చదువుకుంటున్న పిల్లలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. డ్రాపౌట్లు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని చెప్పారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి బాగ్యలక్ష్మి మాట్లాడుతూ బాలికల హక్కులను కాపాడ వలసిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బాలికల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. గిరిజన ప్రాంతాలలో బాలింతలు, గర్భవతులకు, చిన్న పిల్లలకు సంపూర్ణ ప్లస్ పోషకాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చేస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు రాలేని వారి ఇళ్లకే పోషకారాన్ని సం చేయడం జరుగుతోందన్నారు. పిసిఎన్ పిడిటి చట్టం సమర్ధవంతంగా అమలుచేస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు రాలేని వారి ఇళ్లకే పోషకారాన్ని సరఫరా చేయడం జరుగుతోందన్నారు. పిసిపి అండ్ డిటి చట్టం సమర్ధవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా పోలీస్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చిన తరువాత బాల్య వివాహాలను అరి కడుతున్నామని అన్నారు. ప్రతి చిన్నారి 10 వ తరగతి వరకు చదువుకోవాలనే లక్ష్యంతో పై ఎస్సార్ కల్యాణ మస్తు పథకానికి పదవ తరగతి అర్హతగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రతీ విద్యార్థి కనీసం డిగ్రీ వరకు చదువు కోవాలని బాలికా విద్య సమాజ అభివృద్ధికి దోహద పడుతుందన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లడుతూ బేటి బచావో, బేటీ పడావో గురించి వివరించారు.టేటీ బచావో, బేటీ పడావో అంటే ఏంటని విద్యార్ధులను ప్రశించారు. ఆడపిల్లలను కాపాడాలని, ఆడ పిల్లలను చదివించాలని సూచించారు. చదువే వెలుగని ఆడపిల్లల భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 21 సంత్సరాలకు చదువు పూర్తవుతుందని, 21 నిండిన తరువాతే వివాహం చేసుకోవాన్నారు. తలిదండ్రులు బలవంతంగా బాల్య వివాహాలు చేస్తే వ్యతిరేకించాలని సూచించారు. బాల్య వివాహాలు చేస్తే సచివాలయం సిబ్బందికి, మహిళా పోలీసులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. చదువుకుంటే హక్కులు తెలుస్తాయని, చదువే ఆస్తని అన్నారు. అదనపు ఎస్పీ కె. ధీరజ్ మాట్లాడుతూ 20 ఏళ్లు కష్ట పడి చదివితే 60 ఏళ్లు సుఖ పడతారని పేర్కొన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. లక్ష్యం సాధించాకే వివాహం చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబరు గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు బాలల హక్కులను తీసుకుని వెళు తున్నామన్నారు. బాల్య వివాహాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. విద్యార్థి దశ భవిష్యత్తుకు కీలకమని అన్నారు. విద్యకు ప్రభుత్వం వేలాది కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. విద్యా సదుపాయాలు సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. భ్రూణ హత్యలు, లింగ నిర్ధారణ పరీక్షలు చేసే సెంటర్లపై టాస్క్ ఫోర్సు కమిటీ ఏర్పాటు చేసి పటిష్టమైన నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. వారపు సంతల్లో చిన్న పిల్లలను విక్రయించే చర్యలు తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండలరావు, డి. ఇ. ఓ బ్రహ్మాజీ, ఐసి డి ఎస్ సిడిపి ఓలు, సూపరిండెంట్ మూర్తి, మహిళలు, వివిద పాఠశాలల విద్యార్థినులు పాల్గొన్నారు.

## వై.వి.సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అవనాపు విక్రమ్ భావన దంపతులు



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో–ఆర్డినేటర్ గౌ.శ్రీ వై.వి.సుబ్బారెడ్డి ని సోమవారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇంచార్జ్ అవనాపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా సహాకార మార్కెటిం గ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యులుగా నియమితులైన శ్రీ వై.వి.సుబ్బారెడ్డి ని కలిసిన అవనాపు విక్రమ్ దంపతులు గజమాలతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు. అవనాపు విక్రమ్ దంపతులతో పాటు వైకాపా నాయకులు సంపత్ రాజు, బోని రామారావు, అవనాపు విజయ భాస్కర్, ఎర్నింటి నర్సింగరావు,మద్దిల అప్పలనాయుడు, సాధు కృష్ణ, మద్దిల దుర్గారావు,సముద్రపు వెంకట రమణ, సిరిశెట్టి పైడిరా జు, కొప్పల రాము,వంక అప్పలరాజు, సుంకరి విజయ్, సంపత్ ఖాదర్ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## వసతిగృహ విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి

**డిఎంఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడి**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** వసతిగృహ విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి(డిఎంఓ) డాక్టర్ తెర్లి జగన్మోహనరావు ఆదేశించా రు. సీతానగరం మండలం జోగింపేట పరిధిలో ఉన్న గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, కెజిబివి, డా.బిఆర్ అంబేడ్కర్ గురుకులం లను సోమవారం డీఎంవో డాక్టర్ జగన్మోహనరావు సోమవారం సందర్శించారు. విద్యార్థుల సిక్ రిజిష్టర్స్, ఆరోగ్య తనిఖీ వివరాల రికార్డులు పరిశీలించి ఏ విధమైన ఆరోగ్య సమస్య లు నమోదు అవుతున్నాయి, వారికి ఇవ్వబడిన చికిత్స వివరాలు అడిగి తెలుసు కున్నారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యల వివరాలు,పరీక్షల నివేదికలు సిక్ రిజిష్టర్ లో స్పష్టంగా ఉండాలని సిబ్బందిని ఆదేశిం చారు.జ్వరాలు గుర్తించిన విద్యార్థులకు నిర్ధారణ పరీక్షలు వెంటనే జరిపి, తగు మందులు ఇవ్వాలన్నారు.క్షేత్ర స్థాయి వైద్య సిబ్బంది హాస్టల్స్ ను తరుచుగా సందర్శించి విద్యార్థుల ఆరోగ్య పరిశీలన చేయాలని ఆదేశించారు.సిక్ రూం ల్లో మందులు, కిటికీలకు మెస్‌ల అమరిక తీరును ఆయ న పరిశీలించారు. కిచెన్ లో పరిశుభ్రత తీరును గమనిం చారు.వాడుక నీరు పరిసరాల్లో నిల్వ లేకుండా చూసుకోవా లన్నారు.వైద్య సిబ్బంది, హాస్టల్ సిబ్బంది సమన్వ యంతో పనిచేసి విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్స్ పోల వెంకటనాయుడు, జె సంధ్య, కె ఈశ్వరరావు, వైద్య సిబ్బంది శర్మ,చైతన్య, లావణ్య, హరికృష్ణ, హాస్టల్ హెల్త్ సిబ్బంది, ఆశాకార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# రాబోయే ది తెలుగుదేశం ప్రభుత్వమే

**- తీరా నున్న గిరిజనుల కష్టాలు**
**- ఉమ్మడి జిల్లా తెదేపా అధికార ప్రతినిధి సుబ్బారావు**



**పాడేరు, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** పాడేరు మండలంలో బడిమల పంచాయతీ బడిమల కాలనీ, వల్లై, ఇసుకగరు, కొలంబో, సాగు పొట్టు గ్రామంలో ఉమ్మడి జిల్లా తెదేపా అధికార ప్రతినిధి కొట్ట గుల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్బంగా కొట్టగుల్లి. సుబ్బారావు మాట్లాడుతూ,. . 2018– 19 లో రూ 6220 కోట్లు ఉన్నా మద్యం ఆదాయం, 2023– 24 లో రూ 18 వేల కోట్ల ఆదాయం ఎలా వచ్చింద..? ఇదేనా మద్యపానం నిషేధం అనిప్రశ్నిం చారు. మద్యపానం నిషేధించకుండా పాత బ్రాండ్లను నిషేధించి, మీ సొంత కొత్త బ్రాండ్లను తెచ్చి ప్రజల యొక్క ఆరోగ్యాన్ని పాడు చేయడమే మద్యపానం నిషేధమా.? ఆనాడు మద్యపానం నిషేధం చేస్తానని చెయ్యకుంటే వచ్చే ఎన్నికల్లో ఓటు అడగను అని ఫేక్ మాటలు చెప్పిన శ సంగతి మర్చిపో యావా..?ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని నిలదీశారు మీ విశ్వసనీయత ఇదేనా సమాధానం చెప్పలని అన్నారు ఈ మద్యపానం వల్ల క్రైమ్ రేట్ కూడా చాలా పెరగడం దారుణం అని అన్నారు. రేపు మన గిరిజన మనుగడ గ్రామాల్లో భవిష్యత్తు మనుగడ ఉండాలంటే నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకోవాలని, అప్పుడే గిరిజనుల కష్టాలు తిరుతాయని అన్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సావిత్రమ్మ, రమణమూర్తి, మాజీ సర్పంచ్ గొండలి నారాయణ, కించే సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ వర్తనపిన్ని దొర, కించే రమణ, కిలో భాస్కర్, కిల్లో శ్రీను, తెలుగు యువత రంజిత్, తెలుగు మహిళలు యువతీ యువకులు పాల్గొన్నారు.

## సీతంపాలెం రైల్వే అండర్ బ్రిడ్జికు శంకుస్థాపన
### వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీ



**నక్కపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోది రైల్వే స్టేషన్ లకు సోమవారం వర్చ్యువల్‌గా శంకుస్థాపన చేశారు. నక్కపల్లి లో సీథంపాలెం వద్ద రైల్వే ట్రాక్ దాటేందుకు వీలుగా లెవెల్ క్రాసింగ్ (అండర్ బ్రిడ్జి) రైల్వేశాఖ నిర్మించనున్న వంతెన పనులకు, అమృతభారత్ స్టేషన్లుగా అభివృద్ధి చేసే పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. దేశవ్యాప్తంగా రూ.41 వేల కోట్లతో 553 రైల్వేస్టేషన్‌లను అమృతభారత్ స్టేషన్‌లుగా పునరాభివృద్ధి చేసే పనులకు, 1500 రైల్వే పైవంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి చేసిన శంకుస్థాపనల్లో భాగంగా జిల్లాలో చేపట్టే రైల్వే ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. సీథంపాలెం వద్ద ఏర్పాటు చేసిన లెవెల్ క్రాసింగ్ ప్రారంభోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన పాఠశాల విధ్యార్ధులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారి డాక్టరేట్ సిహెచ్ శ్రీహరి వర్మ,నక్కపల్లి జెడ్పిటిసి గోసల కాసులమ్మ,వైస్ ఎంపిపి వీసం నానాజి, బిజెపి మండల అధ్యక్షుడు కోసూరి శ్రీను, గ్రామ సర్పంచ్ జి.నాగ అప్పలరాజు, ఎంపిటిసి గోవిందరావు, త్రినాధరావు, ముసలయ్య, శ్రీధర్ తదితరులు పొల్గొన్నారు.

## ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలాన్ని పేదలకి ఇళ్ల స్థలాలుగా పంపిణీ చేయాలి
### శ్రీ రాంపురం సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ డిమాండ్



**పాయకరావుపేట, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలంలోని శ్రీ రాంపురం గ్రామంలో ప్రభుత్వం ఇటీవల స్వాధీనం చేసుకున్న సర్వే నెంబరు 17/1 లో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు ఇళ్ల స్థలాలు గా పంపిణీ చేయాలని సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సర్పంచ్ పాలక మండలి సభ్యులతో కలిసి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆర్.ఐ త్రినాథ్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం గారా కృష్ణ ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న భూమిలో హెచ్చరిక బోర్డులు పెట్టగా,వాటిని కూడా తొలగించారని, తొలగించిన వారి పై చర్యలు తీసుకోవాలని పోలీసు,రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని తెలిపారు. హెచ్చరిక బోర్డు లు తొలగించిన వారి పై చర్యలు తీసుకోవాలని, అలాగే ఆ భూమిలో ఉన్న ఆక్రమణలు తొలగించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జి.వెంకన్న,పి.మల్లి కుమార్, నరసింహమూర్తి, గోవిందు, బి.నాగేశ్వరరావు, త్రిపరాల లోవ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ పార్టీ క్రమ శిక్షణగల పార్టీ
### - టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలి
### - మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ



**అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** అనకాపల్లి పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ను పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు సోమవారం కలిసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పార్టీ క్రమ శిక్షణగల పార్టీ అనీ, టీడీపీ శ్రేణులు సంయమనం పాటించాలని కోరారు. కార్యకర్తలు కృషి వల్లే పార్టీ ఇచ్చిన అన్నీ కార్యక్రమాలలో మొదటి స్థానంలో నిలిచామని అన్నారు. ఈ సంధర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. రెండు, మూడు రోజులలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి చంద్రబాబు నాయుడుతో జరిగిన చర్చలు విషయాలను శ్రేణులకు వివరంగా చెబుతానని అన్నారు. ఈ సమావేశంలో మండల టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన పి.వి.ఆర్



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** తెలగ దొర అయిన కోబిశెట్టి సోమేష్ కుమార్ దొర ఆదివారం జరిగిన ఉత్తరాంధ్ర ఆత్మగౌరవ సభ అనంతరం రోడ్ ప్రమాదం లో అకాల మరణం చెందారు. సోమవారం తెలగా సంక్షేమ సంఘ రాష్ట్ర నాయకులు పి.వెంకట రామారావు, సోమేశ్ కుమార్ అంతిమ యాత్రలో పాల్గొని సోమేశ్ కుమార్ కు నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి బరోసా ఇస్తూ తక్షణ సహాయం లక్ష రూపాయలు అందజేశారు.

## దుంబ్రిగుడలో 100 కేజీల గంజాయి పట్టివేత



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని జైపూర్ జంక్షన్ వద్ద ఒక జైలో వాహనంలో తరలిస్తున్న 100 కేజీల గంజాయిని ఆదివారం పోలీసులు పట్టుకునీ. నలుగురు వ్యక్తులను వాహనాన్ని అదుపులో తీసుకొని నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపిస్తున్నట్లు అరకు సీఐ రుద్ర శేఖర్ తెలిపారు.కాగా గత వారం రోజుల్లో అరకు సర్కిల్ పరిధిలో అక్రమ గంజాయి రవాణా పట్టుకోవడం ఇది రెండోసారనీ అయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**తెర్లాం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండలం లో గల బూరిపె ట గ్రామంలో శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలలో బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు పాలు పంచు కు న్నారు. యాదవులు చేస్తున్న ప్రతిష్ఠ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు వేద పండితులు ఆశీర్వ వచనాలు అందుకుని దైవ కృపకు పాత్రులు అయ్యారు. యోగ శాలలో జరిగిన పూజా కార్యక్రమాలు లో భాగస్వాములై భక్తులతో పాటు ఆయన కూడా పూజలో పాల్గొని దేవుడిని దర్శించి కున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వైసిపి నాయకులు తెంటు సత్యం నాయుడు బోను అప్పలనాయుడు పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందనకు నాలుగు ఆర్జీలు

**భీమునిపట్నం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** భీమిలి, జోన్, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 04 అర్జీలు వచ్చినవని జోనల్ కమీషనర్ కనకమహాలక్ష్మి తెలిపారు. పట్టణ ప్రాణాళిక విభాగం 4 వచ్చునవి. తదుపరి చర్యలు కొరకు సంబంధిత అధికారులు పంపడమైనదని కమిషనర్ తెలిపారు.

## అలమండ హైస్కూల్ విద్యార్థులకు పరీక్ష అట్టల పంపిణీ



**దేవరాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** ఎం.ఆలమండ హైస్కూల్ టెన్త్ విద్యార్థిని, విద్యార్థులకు బాలు రెడిమేడ్ వస్త్ర వ్యాపారి బాలు తనయుడు సుప్రీం తన సొంత నిధులతో పది మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పరీక్ష ప్లాంకులు, కౌన్సిస్ బాక్సులు వితరణ చేశారు. ఈ మేరకు మండల విద్యాశాఖాధికారి బి. పడాల్ దాస్, జెసీఎస్ మండల కన్వీనర్, విజిలెన్స్ అండ్ మోనోటరింగ్ కమిటీ సభ్యులు కె .వి.రమణ, దేవరాపల్లి ఎస్సై డి.నాగేంద్ర, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక మండల అధ్యక్షుడు కోరుపోలు శ్రీను తదితరుల చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్లకు దీటుగా ప్రభుత్వ స్కూల్లో అన్ని సౌకర్యాలు కల్పించారని, ప్రభుత్వ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం కూడా ప్రవేశపెట్టి విద్యా వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు.పిల్లలకు చదువుతోపాటు క్రమశిక్షణ కూడా ఉంటేనే మంచి మంచి స్థాయిలో నిలుస్తారని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన గోల్స్ ను ఇప్పుడే సెట్ చేసుకొని వాటిని సాకారం చేసుకోవటానికి ఇప్పటి నుండే శ్రమించాలని, చెడు వ్యసనాలకు చెడు తిరుగులకు లోను కాకుండా జాగ్రత్తగా ఉండాలని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని అన్నారు.పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గెలిచే అభ్యర్థికే టికెట్ కేటాయించాలి

## మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డిపై మోజు చూపుతున్న టిడిపి శ్రేణులు

**దేవరాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిచే అభ్యర్థినే అధిష్టానం ప్రకటించాలని దేవరాపల్లి మండల టిడిపి శ్రేణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా మండలాల వారీగా నియోజకవర్గంలోని తెలుగు తమ్ముళ్ల అభిప్రాయాలను వ్యక్తం చేసే దిశగా తెదేపా మండల సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ దశలో భాగంగా దేవరాపల్లి మండలంలోని పెదనందిపల్లి గ్రామంలో సోమవారం తెదేపా మండల పార్టీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శెరఖాన సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో 27 పంచాయితీల నుంచి పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సీనియర్లు అంతా ఆయా గ్రామాల నుంచి నిర్ణయాలను తెలియజేశారు. ఈ సమావేశంలో అధికంగా మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు కు పార్టీ అధిష్టానం టికెట్ ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని తెలియజేశారు. అలాగే మరికొందరు నాయకులు మాడుగుల నియోజకవర్గం తెదేపా పార్టీ ఇంచార్జ్ పి.వి.జి. కుమార్ టికెట్ ఇస్తే బాగుంటుందని అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఇది ఎలా ఉండగా పైలా ప్రసాదరావు కు టికెట్ ఇస్తే బాగుంటుందని అనే నాయకులే ఈ సమావేశంలో కరువయ్యారు. చివరగా అంతా ఏకతాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ



అధిష్టానం అధినేత చంద్రబాబు నిర్ణయానికే కట్టుబడి పని చేస్తామని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తమ లక్ష్యమని పార్టీ అధిష్టానం ఏ అభ్యర్థిని ప్రకటిస్తే ఆ అభ్యర్థి గెలుపుకు లక్ష్య సాధనగా కృషి చేస్తామని వారంతా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోతల పాత్రునాయుడు, కర్రి నాయుడు, చల్లా నానాజీ, సోమిరెడ్డి గోవింద, పాచిలి కృష్ణ, కోరుప్రోలు రామలింగస్వామి, పెంటకోట అప్పలనాయుడు, దోగ్గ నాయుడు, ఈర్లె రామాంజనేయులు (అంజి), కిల్లి గోవింద, చామంతుల వెంకన్నదొర, కొమర బాబురావు, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 2025 ఏడాదికి గ్రామలో పలు అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయండి

## -ఎంపీపీ వాన గోపి



**జలుమూరు, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలంలో వచ్చే ఏడాదికి 2025 నాటికి గ్రామాల్లో అభివృద్ధి ప్రణాళికలను సిద్ధం చేసే దిశగా చూడాలని ఎంపీపీ వాన గోపి పేర్కొన్నారు, సోమవారం 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామాల్లో పారిశుద్ధ్యం,తాగు నీరు కార్యక్రమాలతో పాటు కాలువలు, వ్యవసాయ కాలువలు, చెరువులు, మరమత్తులతోపాటు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు గ్రామాలలో సిద్ధం చేయాలని ఆయన కోరారు. ఎంపీడీవో దామోదరరావు అధ్యక్షతన మండల ఎంపీటీసీ లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశ కార్యక్రమానికి ఎంపీటీసీలు ముఖ్యులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఎంపీటీసీలు, ఉమామహేశ్వరావు మండల పంచాయతీ విస్తరణ అధికారి (ఈ ఓ పి ఆర్ డి) వైస్ ఎంపీపీ అధ్యక్షురాలు నాగారత్నం పాల్గొన్నారు.

# స్కూల్లో క్రియేటివ్ స్వచ్ఛంధ సంస్థ వారు హెల్మెట్లు పంపిణీ

**అచ్యుతాపురం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** తిమ్మరాజుపేట లో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ హెడ్ ఇంజురస్ ఫౌండేషన్ మరియు హీరో మోటార్ కంపెనీ వారి సహహికారం తో తిమ్మరాజుపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్యాంపు నిర్వహించి ఒకటో తరగతి నుండి ఐదో తరగతి పిల్లలకు అంటే 8 సంవత్సరాలలోపు పిల్లలకు సుమారు 30 మందికి హెల్మెట్లు తిమ్మరాజుపేట గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి శివ బాపు నాయుడు గారు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకే కాకుండా పిల్లలు కూడా హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయాలని రోడ్డు మీద ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ నియమాలు పాటించాలని రహదారి భద్రతా వారోత్సవాలు భాగంగా ఈ కార్యక్రమం చేసినందుకు క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ వారిని అభినందిస్తున్నానని ఆయన అన్నారు. హెల్మెట్లను క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరావు మాట్లాడుతూ మా సంస్థ తరపున రోడ్ సేఫ్టీ అవేర్నెస్ క్యాంపు విశాఖపట్నం అర్బన్ అనకాపల్లి అర్బన్ ఏరియాలో ఐదువేల మంది పిల్లలకి హెల్మెట్స్ డిస్ట్రిబ్యూట్ చేయాలని అదేవిధంగా 15000 మంది పిల్లలకి అవేర్నెస్ క్యాంపు చేయాలని ప్రణాళికని రూపొందించుకోవడం జరిగింది అని ప్రమాదాలు జరగకుండా తగు




జాగ్రత్తలు తీసుకోవడానికి హెల్మెట్ చాలా ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు మారిశెట్టి వెంకట అప్పారావు మాట్లాడుతూ తల్లిదండ్రుల కాకుండా పిల్లలు కూడా హెల్మెట్లు ధరించడం వల్ల ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల ప్రమాదాలు బారిన పడకుండా ఉంటారని ఆయన తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పిల్లల యొక్క తల్లిదండ్రులు మరియు నల్ల చిన్న బాబు అంగన్వాడీ టీచర్స్ స్కూల్ సిబ్బంది పాల్గొనడం అయినది.

# చిల్డ్రన్స్ పార్క్ పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** నగరంలోని 17వ డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న చిల్డ్రన్స్ పార్క్ పనులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పరిశీలించారు. ఈరోజు పార్కులో చేపడుతున్న పనులు ప్రగతిని సమీక్షించారు. పార్కులో ఏర్పాటు చేసిన పిల్లల వ్యాయామ పరికరాలు, క్రీడా సామగ్రి, సుందరీకరణకు చేపడుతున్న అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరింత ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే అనేక పార్కులను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతృత్వంలో పార్కులకు మహర్దశ పట్టినట్టు అయిందని అన్నారు. రాష్ట్రంలోనే తొలి మహిళా పార్కును ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. ప్రస్తుతం పిల్లల కోసం ప్రత్యేకించి పార్కుతో పాటు వ్యాయామ పరికరాలను కూడా ఏర్పాటు చేసి పిల్లలకు అంకితమిచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగర అభివృద్ధే ధ్యేయంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి చేస్తున్న కృషిని పలువురు ప్రశంసిస్తున్నారని చెప్పారు. నగరపాలక సంస్థ ఇంచార్జ్ ఈఈ దక్షిణామూర్తి మాట్లాడుతూ సుమారు కోటి రూపాయలతో నగరంలో చిల్డ్రన్స్ పార్క్ ను ఏర్పాటుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. పిల్లలకు ఆహ్లాదకర వాతావరణంలో తీర్చిదిద్దుతున్నామన్నారు. క్రీడ పరికరాలు పిల్లలకు ఆకర్షితులను చేసే విధంగా రూపుదిద్దుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు, కబడ్డి అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాళ్ళ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్ యజమాని ఇంటిలో దొంగతనం

**గరుగుబిల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** గరుగుబిల్లి మండలం సంతోషపురం పంచాయతీ పరిధిలోని ఖడ్గవలస కూడలిలో రైస్ మిల్లు యజమాని కిమిడి శ్రీరామ్మూర్తినాయుడు ఇంట్లో సోమవారం వేకువజా మున దొంగతనం జరిగింది. ఇంట్లో దొంగతనం కోసం వచ్చిన గుర్తుతెలియని వ్యక్తులు శ్రీరామ్మూర్తినాయుడు దంపతులను కట్టేసి ఇంట్లోని బంగారం వస్తువులు, నగదును చోరీ చేశారు. దొంగతనము బయట పడకుండా ఉండేలా ఇంటి లో సీసీ కెమెరాలకు వున్న హార్డ్ డిస్క్‌ను కూడా దొంగలు ఎత్తుకెళ్లి తమ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించారు. దొంగతనం జరిగిన విషయ మును తెలుసుకున్న పాలకొండ డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జీ వి కృష్ణారావు, చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీధర్, స్థానిక ఎస్సై వై అమ్మనరావులు పరిశీలిం చారు. ఈసందర్భంగా ఇంటి యజమాని శ్రీరామ్మూర్తి నాయుడు సోమవారం వేకువ జామున ఇంటికి నీరు లేవని మోటర్ వేసేందుకు ఇంటి బయటకు వెళ్లగా అప్పటికే కాపు కాసిన దొంగలు ఇంట్లో చొరబడి ఇద్దరూ భార్యాభర్తల పై దాడి చేసి కాళ్ళు, చేతులు కట్టేసి చోరీకి పాల్పడ్డారు. సుమారు వంద తులాల బంగారం, నగదును దోచుకు వెళ్ళారు. పాలకొండ డీఎస్పీ జి వీ కృష్ణారావు, చినమేరంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీధర్, స్థానిక ఎస్సై వై అమ్మనరావు, పోలీసు లు ఘటన స్థలానికి



చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అక్రమ చేపల చెరువుల పెంపకం దారులపై కలెక్టర్‌కు ఫిర్యాదు



**దేవరాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండలంలోని అక్రమ చేపలు చెరువుల యజమానులపై చర్యలు తీసుకోవాలని, చేపలు పెంపకానికి చికెన్ పశు మాంసం వ్యర్థాలను నిషేదించి చేపలు పెంపకందార్లుపై క్రిమినల్ కేసులు పెట్టాలని సోమవారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి. వెంకన్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసారు. అనంతరం అయిన ఫిర్యాదు కాపీని పత్రిలకు విడుదల చేశారు. దేవరాపల్లి మండలంలోని కోత్తపెంట ములకాలపల్లి మామిడిపల్లి కలిగోట్ల మారేపల్లి చేనులపాలెం దేవరాపల్లి పేదనందిపల్లి తారువా తోపాటు అనేక గ్రామాల్లో ఏటువంటి అనుమతులు లేకుండా దాదాపుగా వెయ్యి ఎకారాల్లో అక్రమ చేపాలు చేరువులు వ్యాపారం జరుగుతుందని ఈచేరువులఅన్ని ఇతర జిల్లాలకు చేందిన వ్యపారస్తులు దేవరాపల్లి మండలోని రైవాడ నీళ్ళు అనువుగా ఉండడంతో రైతులకు డబ్బులు అశచూపించి భూములు లీజులకు తీసుకోని చేరువులు తవ్వకాలు చేపాట్టారని,ఈచేపలు పెంపకం కోరకు మేతగా చనిపోయిన పసుమాంసం చీకెన్ గోర్రేలు మేకలు వ్యర్థాలను మరియు బ్రాండేక్సు లాంటి కంపినీళ్ళోలో క్యాంటీన్ లో వ్యర్థాలను తీసుకు వచ్చి చేపలకు మేతగా వేస్తున్నారని తెలిపారు దీని వలన చేపలు తినే వారికి తీవ్రమైన రోగాలు కెన్సర్ వంటి భయంకరమైన వ్యాదులు వస్తున్నాయని తెలిపారు దీంతోపాటు చేరువులు ప్రక్కనే ఉన్న పసువులు పాకలు కళ్ళాలు తో పాటు చేరుల్లో వ్రుదా నీటిని పోలాల్లోకి వదిలి పెడుతున్నారని దీని వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు, రైవాడ రిజర్వేయరు నుండి రైతులకు అంద వలసిన నీళ్ళను చేపలు చేరువులకు వాడుకుంటు రైతులు పోలాలకు కోన్ని సందర్భాల్లో నీళ్ళు లేకుండా చేస్తున్నారని ఇంతటి దుస్సర్యలకు పాల్పడుతున్నప్పటికి స్తానిక రాజకీయ నాయకులకు భయపడి రైతులు నోరు మేదపడం లేదన్నారు గతంలో రెవెన్యూ పోలీసు పీసరింగ్ విజిలెన్స్ అదికారులు పట్టుకొని కేసులు పెట్టె వారని ప్రస్తుతం వారు కూడా పట్టించుకోవడం లేదన్నారు, దీనివలన అక్రమ చేపలు పెంపకం దార్లుబరి,తెగింపుకు,పూనుకుంటున్నారని అగ్రహం వ్యక్తం చేసారు ఇతర జిల్లాల్లో ఇటువంటి పెంపకాలను వ్యతిరేఖించడంతో మన జిల్లా లోని ఇక్కడ రైతులకు డబ్బులు అశ చూపించి భూములు లీజులకు తీసుకోని,అక్రమంగా చేపలు చేరువులు తవ్వకాలు చేపాట్టారని తెలిపారు లాభాలు కోసం ప్రజలు ప్రాణాలతో చేలగాటం అడుతూ, ఇటువంటి ఘాతుకానికి పూనుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు జిల్లాలోని మరెక్కడా ఇటువంటి పరిస్థితులు లెవన్నారు అక్రమ సంపాదనలకు అశపడి ఇటువంటి పనులు చేస్తున్నారని వెంటనే చేపలు చేరువులపై ఉన్న గ్రైయిండింగ్ మిషన్లు వెంటనే తోలగించాలని అనుమతులు లెని చేపలు చేరువులు పెంపకం దార్లుపై క్రిమినల్ కేసులు పెట్టి పసుమాంసం చీకెన్ వ్యర్థాలు నివారణకు చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నారు.

# నేటి నుంచి క్రీస్తు ఉజ్జీవ సువార్త సభలు



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** విజయనగరం పట్టణంలోని గురజాడ కళాభారతి లో ఈ నెల 27, 29 వరకు క్రీస్తు సువార్త ఉజ్జీవ సభలు నిర్వహిస్తున్నట్లు గ్రేస్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు కే.రాజు ప్రకాష్ తెలిపారు. యహెూవా యురే పవర్ టెంపుల్ వ్యవస్థా పకులునెగల్ జాషువా, హెూసన్నా శసాలోమ్ మందిర్ పాస్టర్ జాషువా వర్త మానికులుగా వ్యవహారిస్తారని తెలిపారు. ఈ క్రీస్తు సువార్త ఉజ్జీవ సభలకు అందరూ హాజరు కావాలని కోరారు.

# శ్రీకృష్ణ విగ్రహాన్ని దర్శించుకున్న బేబి నాయన



**తెర్లాం, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని విజయరాం పూరం (బూరీపేట) గ్రామంలో సోమవారం జరిగిన శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలలో బొబ్బిలి టిడిపి ఇంచార్జ్ బేబి నాయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శ్రీకృష్ణ విగ్రహాన్ని దర్శించుకు నీ పునీతులయ్యారు. యాదవ సంఘ సభ్యులు నిర్మించిన ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలలో పాల్గొన్న బేబి నాయన వేదపండితుల ఆశ్వీరాధం తీసుకుని దైవ కృపకు పాత్రులు అయ్యారు. ఆలయ నిర్మాణం ద్వారా గ్రామానికి ఆయా కుటుంబాలవారు కి ఆ శ్రీకృష్ణ భగవానుడు ఎల్లప్పుడూ పాడి పంటలు సస్య శ్యామలంగా విలసిల్లాలని ఆయన ఆదేవునుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు టిడిపి మండల అధ్యక్షులు ఎన్. వెంకట నాయుడు రాష్ట్ర వాణిజ్య విభాగాల ప్రధాన కార్యదర్శి ఎన్. వేంకటేశ్వర రావు రెడ్డి శంకర రావు కరణం రమేష్ పలు గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సైద్ధాంతికంగానే ప్రజల మన్ననలు పొందాలి

## - బైరా ఫౌండేషన్ ఛైర్మెన్ దిలీప్ చక్రవర్తి బైరా

**అనకాపల్లి, ఫిబ్రవరి 26, మేజర్‌న్యూస్:** రాజకీయ నాయకులు సైద్ధాంతికంగానే వ్యవహరించి ప్రజల మన్ననలు పొందాలి, వ్యవస్థను బలోపేతం చేయాలి, ప్రస్తుత రాజకీయ నాయకులను తరచూ చూస్తున్నాం కదా వారు మాట్లాడే భాష, వ్యవహరించే తీరు చాలా దురదృష్టకరమని బైరా ఫౌండేషన్ ఛైర్మెన్ దిలీప్ చక్రవర్తి బైరా అన్నారు. సోమవారం ఆయన నేటి దిన పత్రిక సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలలో కేకలు, భూతులు మనం తరచూ చూస్తున్నాం గాని వాస్తవంగా రాజకీయ నాయకులు అంటే ఒక వెంకయ్య నాయుడు, పుచ్చలపల్లి సుందరయ్య, జైపాల్ రెడ్డి, పువ్వాడ నాగేశ్వర రావు, మాకినేని బసవ పున్నయ్య లాంటి ఎందరో మహాను భావులు మనకు ఆదర్శం అని అన్నారు. ప్రజా సమస్యల పై, సిద్ధాంతాల మీద వాస్తవంగా డిబేట్లు శాసన సభ, పార్లమెంట్లో జరగాలని, ఒకరి పై మరొకరు వ్యతిగత విభేదాలు చేసుకుంటూ ఉండకూడదని అన్నారు. మనం వ్యవహరించిన, వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తూ ఉంటారని అన్నారు. గత ఏడాదిన్నరగా అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో గ్రామాలను సందర్శించి ప్రజా సమస్యల పై దృష్టి సారించామని, నా ప్రవర్తన, మాటతీరును ప్రజలు గమనించారు కాబట్టి నన్ను ఆదరించారని, వారి సమ స్యల ను ప్రస్తావించారని అన్నా రు. అలాగే ఇక్కడి ప్రజలు తెలి పిన సమస్యలను బట్టి విజన్ అనకాపల్లి అను ఒక ప్రణాళిక సిద్ధం చేశామని, నేను చేయదగిన, చేయగలిగిన వాటిని ఇప్పటికే నా విజన్ లో భాగంగా ప్రజల కు తెలియజేయడం జరిగిందన్నారు. యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా లాభసాటి వ్యవసాయం, ప్రతి చేతికి పని చేకూర్చేందుకు కృషి చేస్తానని అన్నారు.



# కొత్తకోట పీహెచ్సీ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల పనితీరు మెరుగ్గా ఉంది.



. రావికమతం ఫిబ్రవరి 26 మేజర్ న్యూస్: కొత్తకోట పీహెచ్సీ పరిధిలో విలేజ్ హెల్త్ క్లినిక్ లలో సిబ్బంది పనితీరు మెరుగ్గా ఉందని జిల్లా టాస్క్ ఫోర్స్ టీం తెలిపింది. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ టీం జెడ్. కొత్తపట్నం విలేజ్ హెల్త్ క్లినిక్ లో రక్తహీనత, గర్భిణీలు, బాలింతలు, సున్నా నుంచి రెండు సంవత్సరాలు వరకు ఉన్న పిల్లలకు ఆరోగ్య సిబ్బంది నమోదు చేసిన వివరాలు ను ఈ గ్రామానికి సంబంధించి ఆరోగ్య సిబ్బంది ద్వారా వైద్య సహాయం పొందిన వారి వివరాలుకు సంబంధించి కమిషనర్ నుంచి వచ్చిన జాబితతో సరిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీం ప్రతినిధి జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో ఏ గ్రామ విలేజ్ హెల్త్ క్లినిక్ తనిఖీ చేయాలన్నది , వైద్య సహాయం పొందిన లబ్ధిదారుల వివరాలతో కూడిన జాబితా కూడా హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ నుంచి తమకు చేరుతాయన్నారు. దీని ప్రకారం తమ టీం ఆయా గ్రామాల హెల్త్ క్లినిక్ లో తనిఖీ చేస్తామని తెలిపారు. తమ నివేదిక ఆధారంగా వైద్య సేవలో నిర్లక్ష్యం చేసిన సిబ్బందిని సస్పెండ్ చేసినసందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పిహెచ్సి వైద్యాధికారిణి సురేఖ, ఆరోగ్య విస్తరణ అధికారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మరణాల నివారణకు చర్యలు

## ఐటిడిఏ పిఓ వి. అభిషేక్



పాడేరు :ఫిబ్రవరి 26,మేజర్ న్యూస్ :గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలలో విద్యార్డుల మరణాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియ జేసారు. గిరిజన విద్యార్థుల వరుస మరణాలపై సోమవారం వివిద పత్రికలలో వచ్చిన ఇంటర్వూలపై ఆయన స్పందించారు. విద్యార్థులకు జ్వరం సోకిన వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించడం జరుగుతోందన్నారు. ఆసుపత్రిలో వైద్యుల సూచనల మేరకు స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పటల్ తరలించడం జరుగుతోందని అక్కడ తగ్గక పోతే విశాఖ పట్నం కెజిహెచ్కు తరలించి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్స్, డిప్యూటీ వార్డెన్లు, హెచ్ డబ్ల్యు ఓలతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి విద్యార్థులకు అందించవలసిన వైద్య సేవలు, మెనూ అమలు తగిన విధంగా ఆదేశాలు చేయడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకుని దగ్గర ఉండి వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. విద్యార్థులకు కెజిహెచ్ లో మెరుగైన వైద్య సేవలు అందించడానికి ట్రైబల్ సెల్ వైద్యులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు అవసరమైన మందులు కొరత లేకుండా మాస్తున్నామన్నారు. విద్యార్థులకు రక్తం అవసరమైన ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ నుండి రక్తం సరఫరా చేయడం జరుగుతోందని చెప్పారు. జువైనల్ జస్టిస్ ఆదేశాల మేరకు ఆశ్రమ పాఠశాలలకు, గురుకులాల లోపలకు బయట వ్యక్తులకు అనుమంతించడం లేదన్నారు. గిరిజన సంక్షేమాధికారులు నిరంతరం ఆశ్రమ పాఠశాలలను తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెడుతున్నారని అన్నారు